www.prajadarbar.net

# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

PRAJADARBAR TELUGU DAILY

Editor : G.VENU GOPAL SHARMA

ANNIVERSARY 28 YEARS ANNIVERSARY



ప్రకటనకర్తలకు విజ్ఞప్తి

ప్రజాదర్బార్ దినపత్రికలో ప్రచురణకు ప్రభుత్వ ప్రకటనలు,కోర్టు నోటీసులు, ఇతరత్రా సమాచారాన్ని ఈ క్రింది అడ్రసుకు తెలుపగలరు

ప్రజాదర్బార్ కార్యాలయం
శర్మా కాంప్లెక్, మెయిన్ రోడ్డు, ఉప్పల్, హైదరాబాద్

Phone & Fax: 040-27201814, 9440391525
Email:prajadarbar94@gmail.com



సంపుటి : 29, సంచిక : 322 హైదరాబాద్, కర్నూలు, తిరుపతి, కడప, అనంతపురం MONDAY, 29 APRIL 2024 పేజీలు : 12+8, వెల : రూ.4.00


# రిజర్వేషన్‌లు కొనసాగించాల్సిందే..

## ఆర్ ఎస్ ఎస్ చీఫ్

**హైదరాబాద్, ప్రజాదర్బార్ :**
సంఘ్ పరివార్ తొలి నుంచి రాజ్యాంగం నిర్ధేశించిన అన్ని రిజర్వేషన్లకు మద్దుతగా నిలుస్తోందని స్పష్టం చేశారు ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్. ఆర్ఎస్ఎస్ రిజర్వేషన్లకు అనుకూలమైనా కొందరు సోషల్ మీడియాలో తప్పుడు వీడియోలతో దుష్ప్రచారం సాగిస్తున్నారని మండిపడ్డారు. రిజర్వేషన్లకు ఆర్ఎస్ఎస్ వ్యతిరేకం కాదని అన్నారు.
అవసరమైనంత కాలం రిజర్వేషన్లు కొనసాగించాల్సిందే అని స్పష్టం చేశారు. రిజర్వేషన్ల విషయంలో తమపై కొందరు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. 2025 నాటికి రిజర్వేషన్ రహిత దేశంగా మార్చేందుకు బీజేపీ కుట్ర పన్నుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల ఆరోపించారు. ఆర్ఎస్ఎస్ ఎజెండా అమలు కోసం 2025 నాటి కల్లా రిజర్వేషన్లు సమూలంగా రద్దు చేసేందుకు మోదీ, అమిత్ షా ద్వయం ప్రయత్నిస్తోందని అందుకోసమే 400



ఎంపీ సీట్లను బీజేపీ అడుగుతోందని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. దీనిపై మోహన్ భగవత్ స్పందిస్తూ, ఆరెస్సెస్ రిజర్వేషన్లకు వ్యతిరేకమని ఓ వీడియోను కొందరు సర్క్యులేట్ చేస్తున్నారని, ఇది పూర్తిగా అవాస్తమని తోసిపుచ్చారు. ఎవరికోసం అయితే రిజర్వేషన్లు కేటాయించారో వారు అభివృద్ధి చెందేవరకు రిజర్వేషన్లు కొనసాగించాల్సిందే అన్నారు.

# బండి సంజయ్‌కు మంత్రి పొన్నం సవాల్..



బండి సంజయ్ పది సంవత్సరాల బీజేపీ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఎన్ని అమలు చేసిందో చెప్పాలని సవాల్ చేస్తున్నానన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఇచ్చిన హామీలు అమలు చేసినట్లు బండి సంజయ్ నిరూపిస్తే కరీంనగర్‌లో మేము పోటీ నుంచి తప్పుకుం

**సిద్దిపేట జిల్లా, ప్రజాదర్బార్ :**
కోహెడలోని వెంకటేశ్వర గార్డెన్‌లో ఆదివారం మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో ఆరుగురు బీఆర్ఎస్ మాజీ సర్పంచులు ఎంపీటీసీ సభ్యుడు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ.. నాలుగు నెలల తమ పాలనలో ఆరు గ్యారంటీలలో చేయాల్సినవి అమలు చేశామని స్పష్టం చేశారు. 6 గ్యారంటీలు అమలు చేస్తే పోటీ నుంచి తప్పుకుంటానంటున్న టామన్నారు. అవినీతి ఆరోపణల మీద పార్టీ అధ్యక్ష పదవి నుంచి తీసేసిన వ్యక్తి ఎంపీగా కొనసాగడానికి వీల్లేదన్నారు. ప్రజలు ఈ విషయాన్ని ఆలోచించాలని సూచించారు. తల్లిని నిందించి మాట్లాడిన క్రమంలో వెదవ అంటే ఆ మాటను వెయ్యేళ్లు ధనికుడిగా వర్ధిల్లు అని వక్రీకరిస్తున్నారన్నారు. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి అధిక మెజారిటీ ఇచ్చి గెలిపించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.

# రేవంత్ నీకు దమ్ము ధైర్యం ఉంటే..

## కిషన్‌రెడ్డి సవాల్



**హైదరాబాద్, ప్రజాదర్బార్ :**
అసెంబ్లీ ఎన్నికల వేళ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి.. ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ వెంటనే అమలు చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. నీకు నిజంగా దమ్ము, ధైర్యం ఉంటే ఇచ్చిన హామీలన్నీ అమలు చేయి.. లేకుంటే గద్దె దిగిపో.. తప్పయిపోయిందని లెంప లేసుకోవాలంటూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. మీరు ఇలాంటి అబద్దాలు చెబితే ఊరుకునేదే లేదన్నారు. దేశంలో రిజర్వేషన్లు రద్దు చేసే ఉద్దేశ్యం కాంగ్రెస్ పార్టీకే ఉందన్నారు. ఈ లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఏం చేసినా.. బీజేపీ మాత్రం డబుల్ డిజిట్ స్థానాల్లో గెలవడం మాత్రం ఖాయమని స్పష్టం చేశారు. పార్టీ లేని చోట కూడా తమ గ్రాఫ్ బాగా పెరిగిందని.. ఇది తెలిసే కాంగ్రెస్ పార్టీ అబద్ధపు ప్రచారానికి తెర తీసిందని ఆరోపించారు. కాంగ్రెస్ ఎజెండాలో తాము పడదలుచ కోలే దన్నారు. ప్రజా సంఘాల నేతలను తాము అరెస్ట్ చేయలేదని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి పేగులు మెడలో వేసుకుంటాడని చెప్పారు. కండ్లను తీసి బాల్ ఆడుకుంటారన్నారు. రేవంత్‌రెడ్డికి ముఖ్యమంత్రి అయ్యాననే భావనే లేదని... ఆయన ఏదైనా మాట్లా డగలడని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ఎక్కడ జోడో యాత్ర చేస్తే.. అక్కడ కాంగ్రెస్‌కు ఎంతో మంది నాయకులు రాజీనామా చేసి వెళ్లిపోయారని వ్యంగ్యంగా అన్నారు. ప్రధాని మోదీని విమర్శించేందుకు ఏ విధమైన అంశాలు కాంగ్రెస్ పార్టీకి దొరకడం లేదని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమం విషయంలో కాంగ్రెస్, బీజేపీతో పోలిస్తే నక్కకు నాగ లోకానికి ఉన్నంత తేడా ఉందని చెప్పారు. బీజేపీపై కాంగ్రెస్ పార్టీ ఎంతటి తప్పుడు ఆరోపణలు చేసినా.. ప్రజలు మాత్రం వాటిని విశ్వసించడం లేదన్నారు. బీజేపీపై ఒక్కరు కూడా అవినీతి ఆరోపణ చేయలేదంటే.. మోదీ పాలన ఎలా కొనసాగుతుందో

...(మిగతా 4లో)

# మనలో మనకే పడకే ఓడిపోయాం : కేటీఆర్



**వేములవాడ, ప్రజాదర్బార్ :**
మనలో మనకే ఓర్వలేని తనం ఎక్కువైందని.. అందుకే అసెంబ్లీ ఎన్నికల్లో మనల్ని మనమే ఓడించుకున్నామని అన్నారు బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ . ఒకరికి పెత్తనం ఇస్తే మరొకరికి కోపం వస్తుందని.. ఈ ఓర్వలేనితనం వల్లే పార్టీలో సమన్వయలోపం జరిగిందని అంగీకరించారు..అయితే ఈ లోక్ సభ ఎన్నికల్లో అలా జరగకుండా అప్రమత్తం అయ్యామని తెలిపారు. వేములవాడలో నేడు జరిగిన బీఆర్ఎస్ నియోజకవర్గ బూత్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 400 సీట్లు వస్తే రాజ్యాంగం, రిజర్వేషన్లు తొలగిస్తామని మోదీ అంటున్నారని మండిపడ్డారు. ఎన్డీఏ సర్కార్ అరాచకాలను అడ్డుకునే సత్తా గులాబీ జెండాకే ఉందని తెలిపారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీల పేరుతో చోటే భాయ్ మోసం చేశారని, 2014లో బడా భాయ్ మోసం చేశారని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలపై కేటీఆర్ ధ్వజమెత్తారు. "రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామన్నారు. రైతుల కష్టాలు మాత్రం రెట్టింపు అయ్యాయి. ఏటా 2 కోట్ల ఉద్యోగాల పేరుతో మోసం చేశారు. జన్‌ధన్ ఖాతాలు తెరిస్తే రూ.15 లక్షలు జమ చేస్తామన్నారు. తెలంగాణ పుట్టుకను అవమానించిన వ్యక్తి మోదీ. పునర్విభజన చట్టంలో ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ హామీలు నెరవేర్చలేదు. పదేళ్లలో దేశ ప్రజలకు తీరని ద్రోహం చేశారు." అని కేటీఆర్ మండిపడ్డారు. పదేళ్లలో దేశ ప్రజలకు ప్రధాని మోదీ తీరని ద్రోహం చేశారని ఆరోపించారు. అన్ని ధరలు

...(మిగతా 4లో)

# బిజెపి ముసుగులో ఆర్ఎస్ఎస్.. మంత్రి సీతక్క

**ములుగు జిల్లా, ప్రజాదర్బార్ :**
చేనేత వస్త్రాలపై జీఎస్టి పెంచి ఆఖరికి బట్ట కట్టుకొని పరిస్థితి తెచ్చిన మోడీకి ఎందుకు ఓటు వేయాలని ప్రశ్నించారు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా-శిశు సంక్షేమ శాఖా మంత్రి. ములుగులో ఆమె నేడు మీడియాతో మాట్లాడుతూ, చీరల మీద సైతం జీ ఎస్టీ వేశారని మండిపడ్డారు. ఉద్యోగం అడిగితే దేవుడిని చూపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధి అడిగితే అయోధ్య ను చూపిస్తున్నారు. తాము అధికారంలోకి వచ్చి మూడు నెలల్లో 34 వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. గాంధీ ని చంపిన గాడ్సే మీ నాయకుడు అంటూ బ బిజెపిపై కీలక వ్యాఖ్యలు చేశారు. గాడ్సే అంటే ఆర్ఎస్ఎస్, ఆర్ఎస్ఎస్ అంటే బీజేపీ అని హాట్ కామెంట్స్ చేశారు. ముగ్గురు ప్రధానులు చేసిన కుటుంబంలో పుట్టిన రాహుల్ గాంధీ కుటుంబానికి సొంత ఇల్లె లేదని గుర్తు చేశారు. మరి ప్రధాని మోడీ సూట్ 16 లక్షలు..మేకప్ కే ఎక్కువ డబ్బులు ఖర్చు అవుతుందని కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపి రాజ్యాంగం మారుస్తాం అంటున్నారని, అలా అయితే మన హక్కులు పోతాయని, రిజర్వేషన్ లు పోతాయని సీతక్క గుర్తు చేశారు. ఇటువంటి పార్టీని చిత్తుగా ఓడించాలని సీతక్క పిలుపు ఇచ్చారు..



# శంషాబాద్ విమానాశ్రయంలో చిరుత సంచారం



**హైదరాబాద్, ప్రజా దర్బార్ :**
శంషాబాద్ విమానాశ్రయం లో చిరుత కలకలం రేపింది. ఆదివారం తెల్లవారు జామున విమా నాశ్రయ పెట్రోలింగ్ సిబ్బంది రన్‌వైపై చిరుతను గుర్తించారు. వెంటనే విమానాశ్రయ సిబ్బంది అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. ఆదివారం తెల్లవారుజామున 3.30 గంటల ప్రాంతంలో శంషాబాద్ మునిసిపాలిటీ పరిధిలోని గొల్లపల్లి వద్ద చిరుత

...(మిగతా 4లో)

# ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి



**షాద్ నగర్ 28 ఏప్రిల్ (ప్రజాదర్బార్):-** షాద్ నగర్ పట్టణంలోని సంగమేశ్వర లాడ్జ్ ఎదురుగా ఆర్టీసీ బస్సు ఢీకొని మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. పాత జాతీయ రహదారి ఆర్టీసీ పెట్రోల్ పంపు ఎదురుగా ప్రమాద సంఘటన చోటు చేసుకోవడంతో సంఘటన స్థలానికి పోలీసులు చేరుకున్నారు. ఆర్టీసీ బస్సు సడన్ గా మలుపు తిప్పడంతో పాదాచారిగా భావిస్తున్న గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు పోలీసులు తెలిపారు.

# పోలింగ్ బూత్ లలో ఇంటింటా ప్రచారం నిర్వహించిన కటకం లోకేష్....






**కరీంనగర్ క్రైమ్, ఏప్రిల్28(ప్రజాదర్బార్):** కరీంనగర్ పట్టణం సుభాష్ నగర్ బుట్టి రాజారాం కాలనీ పరిదిలోని 376,377,378,379,380 పోలింగ్ లలో ఆదివారం రోజున కాంటెస్టెడ్ కార్పొరేటర్, బిజెపి మీడియా కన్వీనర్ కటకం లోకేష్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక బిజెపి శ్రేణులతో కలసి కటకం లోకేష్ ఇంటింట ప్రచారాన్ని చేపట్టారు. బిజెపి ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రతి ఒక్కరినీ కటకం లోకేష్ ఈ సందర్భంగా అభ్యర్థించారు. పదేళ్ళ బిజెపి మోదీ ప్రభుత్వ పాలన పై ప్రజలంతా పూర్తి విశ్వాసం నమ్మకం వ్యక్తం చేస్తున్నారని , తిరిగి బిజెపి ప్రభుత్వమే కేంద్రం లో బిజెపి ఉండాలనే భావన పజల్లో ఉందన్నారు. కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ అభివృద్ధి సాధకుడని, పార్లమెంటు నియోజకాబివృద్ధి బండి సంజయ్, బిజెపి ప్రభుత్వం తోనే సాధ్యామన్నారు. జరుగబోయే ఎన్నికల్లో బండి సంజయ్ కుమార్ నీ భారీ మెజారిటీతో గెలిపించాలని, మే 13న కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు ఈ కార్యక్రమంలో ఆయా పోలింగ్ బూత్బా ధ్యులు ,నిఖిల్, ప్రణయ్, అవినాష్, సందీప్, వంశీ, ప్రేమ్,మ హేష్,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో తెలంగాణ స్టేట్ ఫస్ట్ టాపర్ అంకిత కదం

## ముధోల్ ఎమ్మెల్యే ఘన సన్మానం



**ముధోల్ నియోజకవర్గం ప్రతినిధి, ఏప్రిల్ 28(ప్రజా దర్బార్):** మార్చి 2024 ఇంటర్ వార్షిక పరీక్ష ఫలితాలలో 1000 మార్కులకు గాను 993 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన బోధన్ ఉషోదయ విద్యాసంస్థల విద్యార్థిని కుమారి కదం అంకిత ను ముధోల్ శాసన సభ్యులు రామారావు పటేల్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముధోల్ నియోజక వర్గం లోని తానూర్ మండలం పరిధిలో ని ఉమ్రి గ్రామానికి చెందిన, విద్యార్థిని అయిన కదం అంకిత దత్తహరి పాటిల్ ఇట్టి ఘనత సాధించడం ఆనందంగా ఉందని, వెల్లడిస్తూ ఉషోదయ కళాశాల యాజమాన్యాన్ని మరియు విద్యార్థి తల్లి తండ్రులను అభినందించారు. ,చదువుల తల్లి సరస్వతి అమ్మ వారి కృపాకటాక్షముతో భవిష్యత్తులో ఉన్నత శిఖరాల్ని అధిరోహించాలని, ముధోల్ ఎమ్మెల్యే గా తన సహకారం అన్ని వేళలా ఉంటుందని విద్యార్థినికి శుభాభివందనాలు తెలియజేసారు.

# మే 13 న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి రాజేందర్ రావు కి ఓటు వేసి గెలిపించండి



**కరీంనగర్ క్రైమ్, ఏప్రిల్28(ప్రజాదర్బార్):** మొన్ననే మీ అందరి ఆశీర్వాదం తో తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది.. కాంగ్రెస్ ప్రభుత్వం అదికారంలోకి రాగానే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆర్టీసి లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నాం.. 500 రూపాయల కి గ్యాస్ అందిస్తున్నాం.. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం.. 10 లక్షల ఆరోగ్య శ్రీ ఇస్తున్నాం.. డబుల్ బెడ్రూమ్ అల్లుడు వస్తె ఎక్కడ పడుకుంటాడు..బిడ్డ ఎక్కడ ఉంటుందన్న కేసీఆర్ ఎన్ని డబుల్ బెడ్రూం లు ఇచ్చారు.. కాంగ్రెస్ ప్రభుత్వం నియోజకవర్గానికి ప్రతి సంవత్సరం 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నాం.. 5 లక్షలు ఇస్తాం మీరే ఇళ్లు కట్టుకోవాలి. ఆగస్టు నెలలో రైతులకు 2 లక్షలు రుణమాఫీ చేస్తాం.. వచ్చే వర్షాకాల పంట కి వరికి 500 బోనస్ ఇస్తాం బండి సంజయ్ అంటున్నారు..ఆరు గ్యారంటీ అమలు చేస్తే పోటీ నుండి తప్పుకుంటా అంటున్నారు. బండి సంజయ్ సవాలు స్వీకరిస్తున్నం.. ఆరు గ్యారంటీ లు అమలు చేస్తే పోటీ నుండి టప్పుకుంటా అన్నావు కదా అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే ఎన్ని హామీలు అమలు చేశామో చూసుకో 10 సంవత్సరాలు బీజేపీ అధికారంలో ఉంది . సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్నారు.. ఇచ్చారా ..?నల్లధనం తెచ్చి ప్రతి ఒక్కరి ఖాతాలో 15 లక్షలు వేస్తామన్నారు .. కనీసం ఒక్కరి ఖాతాలో అయినా వేశారా .రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని చెప్పారు.. రెట్టింపు చేశారా ..?రైతులకు పెన్షన్ ఇస్తామన్నారు..ఇచ్చారా....?తెలంగాణ విభజన హామీలు అమలు చేస్తామన్నారు చేశారా...? 10 సంవత్సరాల మీరు అమలు చేసి ఉంటే మా అభ్యర్థి కూడా పోటీ నుండి తప్పుకుంటాడు..మీకు దైర్యం ఉందా .?సవాలు విడుతున్న .2004-14 మధ్య మేము ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా అమలు చేయకుంటే చర్చకు సిద్ధం.అన్ని పనులు చేసిన మేము ప్రతి ఒక్క హామీ అమలు చేశాం. మీరు ఈ 10 ఏళ్లలో ఏ ఒక్క హామీ అమలు చేయకుండా ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారు.శ్రీరామ నవమి జరిగింది..రాముడి కళ్యాణం జరిగింది కళ్యాణం అయిన తరువాత అక్షింతలు వస్తాయ...? కాకముందే అక్షింతలు వస్తాయా..?అయోధ్య లో రాముడి విగ్రహం పెట్టకముందె ఊర్ల లోకి అక్షింతలు వచ్చాయి.దేవుడు గుళ్ళో ఉండాలి.. భక్తి గుండెల్లో ఉండాలి దేవుడి ఫోటో పెట్టుకొని రాముడి పేరు తో ఓట్లు అడుగుతున్నారు..మీరు 10 ఏళ్లలో పని చేసి ఉంటే ఓట్లు అడగండి.బండి సంజయ్,వినోద్ కుమార్,నేను 5 ఏళ్లు ఎంపిగా చేశాం.ఈ నియోజకవర్గానికి మీరేం చేశారో..నేనేం చేసానో చర్చకు సిద్ధం.కాంగ్రెస్ ప్రభుత్వం లో 5 ఏళ్లు మేము ఉంటాం.మీకు ఏ పని కావాలన్నా చేసే బాధ్యత మాది .ఇప్పటికే 30 వేల ఉద్యోగాలు ఇచ్చాం.. చదువుకున్న వారికి ఉద్యోగాలు వస్తాయి .మహా లక్ష్మి పథకం ద్వారా బస్ ,కరెంట్ ఫ్రీ చేసినం.మీ ఆశీర్వాదం తో కాంగ్రెస్ అభ్యర్థి రాజేందర్ రావు గెలిస్తే మీ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తాం.బావుపేట మార్కెట్ యార్డు అభివృద్ధి చేస్తాం. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని బలపరిచి ఓటు వేసి గెలిపించండి.

# కరీంనగర్ గడ్డ కాంగ్రెస్ అడ్డా..



- వెలిచాల వారసుడిగా మీ ముందుకు వస్తున్నాను
- ఒకసారి అవకాశం ఇచ్చి సేవ చేసుకునే భాగ్యం కల్పించండి
- నా చివరి రక్తపు బొట్టు ఉన్నంతవరకు సేవ చేయటమే నా ఉద్దేశం
- కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాల
- కొత్తపల్లి, కరీంనగర్ రూరల్ మండలాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం
- గజమాలలు, మంగళ హారతులతో స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ మహిళలు

**కరీంనగర్ క్రైమ్, ఏప్రిల్28(ప్రజాదర్బార్):** కరీంనగర్ గడ్డ కాంగ్రెస్ పార్టీ అడ్డ అని, తన తాతల కాలం నుండి కాంగ్రెస్ పార్టీ తరపున వివిధ పదవులు అనుభవించి, నువ్వు సేవా కార్యక్రమాలు చేపట్టిన ఘనత వెలిచాల కుటుంబానికి ఉందన్నారు. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి 50,000 పైచిలుకు మెజారిటీ సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఉదయం కొత్తపెల్లి కరీంనగర్ రూరల్ మండలాల్లో రాజేందర్ రావు కార్నర్ మీటింగుల్లో ప్రసంగించారు. తన తండ్రి వెలిచాల జగపతిరావు కరీంనగర్ అభివృద్ధికి సేవ చేశారని, కరీంనగర్ ఉన్నప్పుడు పొద్దున్నే లేచి లుంగీ కట్టుకొని మరి ఈ రెండు మండలాల్లోని వివిధ గ్రామాలకు నడుచుకుంటూ వెళ్లేవారని గుర్తు చేశారు. ఇక్కడ ప్రజలకు సుపరిచితుడ్ని అని, తన కుటుంబం మీద ఉన్న అభిమానంతో ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుపై ఓటు వేసి తన గెలుపుకు సహకరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఒకవేళ ఒకరిద్దరు టిఆర్ఎస్ బిజెపిలకు మొగ్గు చూపేటట్లయితే దయచేసి ఒకసారి ఆలోచించాలని, గడిచిన పదేళ్లలో కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రజలను పెట్టిన ఇబ్బందులను గుర్తు తెచ్చుకోవాలని కోరారు. టిఆర్ఎస్ పార్టీకి కనీసం డిపాజిట్లు కూడా దక్కవని, ముఖం చూపించుకునే చేతకాక రాముని బొమ్మను చూపించి ఓట్లు దండుకోవాలనుకుంటున్న బిజెపి ఊటకపు మాటలను నమ్మే పరిస్థితిలో ఇక్కడి ప్రజలు లేరని పేర్కొన్నారు. తొలుత కొత్తపెల్లి మండలంలోని బావుపెట్ గ్రామంలో గల మార్కెట్లో ఏర్పాటుచేసిన కార్నర్ మీటింగ్లో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. బావుపేటను మండలంగా ఏర్పాటు చేసే విషయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి సీఎంతో చర్చిస్తానని హామీ ఇచ్చారు. అలాగే ఈ ప్రాంతంలో ఉన్న తాగునీటి సమస్య పరిష్కారానికి తన సొంత ఖర్చుతో ప్రణాళిక రూపొందిస్తానని, ఇచ్చిన హామీలను కచ్చితంగా అమలు ఎలుగందుల శివుడు, విగ్నేశ్వర స్వామి, నరసింహ స్వామి దేవుళ్ళ మీద ప్రమాణం చేశారు. అనంతరం కొత్తపెల్లి మండల కేంద్రంలో జరిగిన రోడ్ షోలో మాట్లాడుతూ టిఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్ కు కొత్తపెల్లిలో పట్టుమని పదిమంది మనుషులు కూడా తెలియదని, ఒక్కరినైనా గుర్తుపట్టలేరని అందుకే బిహారీస్ గురించి ఆలోచించాల్సిన అవసరం కూడా లేదన్నారు. బండి సంజయ్ ఏడాదికి ఐదు కోట్ల చొప్పున వచ్చే ఎంపీల్యాడ్స్ నిధులలో మొత్తం 25 కోట్లకు గాను ఐదు కోట్లను కూడా ఖర్చు చేయలేని దద్దమ్మ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బండి సంజయ్ కి జ్ఞానం, విజ్ఞానం, పరిజ్ఞానం ఏ ఒక్కటీ లేదని, ఏ డిపార్ట్మెంట్లో ఎవరు పని చేస్తారో కూడా తెలియని సన్నాసి అని ఎద్దేవా చేశారు. దేశంలో బిజెపి ఓటమి భయంతో మతకల్లోలాలు సృష్టిస్తూ ప్రజలను ఇబ్బందులు గురిచేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవుడి మీద రాజకీయం చేసే బిజెపిని పాతాళంలోకి తొక్కేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కరీంనగర్ రూరల్ మండలంలోని చామనపల్లి గ్రామంలో రోడ్ షో లో ప్రసంగించారు. 2014 ఎన్నికల్లో ప్రచారం చేసిన బండి సంజయ్ నామినేషన్ కోసం తన భార్య మెడలోని పుస్తెల అమ్మినట్టు చెప్పారని, ఆ తర్వాత రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా, ఇప్పుడు ఎంపీ అభ్యర్థిగా ఒక్కో దఫా 100 కోట్లకు పైగా ఖర్చు ఎలా పెట్టారని, ఆ స్థాయిలో అవినీతి చేసి, సొమ్ము దోచుకోబట్టే బిజెపి అధ్యక్ష పదవి నుంచి తొలగించిందని ఎద్దేవా చేశారు. తనను ఎంపీగా గెలిపిస్తే మూడేళ్లలోనే సిద్దిపేట కరీంనగర్ హైదరాబాద్ రైల్వే లైను పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. తమ ప్రాంతానికి బస్సు సదుపాయం సక్రమంగా లేదని చామనపల్లిలో మహిళలు రాజేంద్ర దృష్టికి తీసుకెళ్లగా, రవాణా మంత్రి పొన్నాల ప్రభాకర్ అన్నతో మాట్లాడి సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు బిఆర్ఎస్ పార్టీని కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోడూరి సత్యనారాయణ, రోహిత్ రావు, ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మండల పార్టీ అధ్యక్షులు, పార్టీ శ్రేణులు కార్యకర్తలు, వెలిచాల అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మహాలింగాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ రోడ్డు షో ఎన్నికల ప్రచారం



- ఎడ్ల బండితో గ్రామంలో ఎన్నికల ప్రచారం
- ఆకట్టుకున్న కాంగ్రెస్ పార్టీ జెండాలు
- మహాలింగాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ రోడ్ షో

**చేవెళ్ల ఏప్రిల్ 28( ప్రజా దర్బార్ )** కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి లక్ష మెజార్టీతో గెలుపొందడం ఖాయమని శంకర్పల్లి సహకార సంఘం డైరెక్టర్ కాడి గారి రాజశేఖర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం శంకర్పల్లి మండలం మహాలింగా పురం గ్రామంలో ఆదివారం చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ రంజిత్ రెడ్డికి మద్దతుగా శంకర్పల్లి పిఎసిఎస్ డైరెక్టర్ కాడిగాలి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి రోడ్ షో ప్రచారం నిర్వహించారు. పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ జెండాలతో గ్రామంలోని పలు వీధులలో రోడ్ షో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలలో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని దుయ్యబట్టారు. పది సంవత్సరాల టిఆర్ఎస్ పాలనకు ప్రజలు విసుగు చెంది కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని చెప్పుకోచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలులో భాగంగా ఆరు గ్యారెంటీ పథకాలలో ఎంతో అతిముఖ్యమైన మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని లాంఛనంగా ప్రారంభించిందని, మహిళలు ఎక్కడ నుంచి ఎక్కడికైనా ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చని గతంలో ఏ ప్రభుత్వం చేపట్టని సరికొత్త పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తోందని స్పష్టం చేశారు. ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటివరకు 39 కోట్లకు పైగా మహిళలు బస్సుల్లో ప్రయాణం చేశారని అది ప్రతిపక్షాల నాయకులకు గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని, మహిళలంతా ఎక్కడ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తారోననే భయం కూడా వారిలో ఉందని స్పష్టం చేశారు. ఇకపోతే 500 కి గ్యాస్ సిలిండర్ 200 వరకు ఉచిత విద్యుత్తు, 10 లక్షల వరకు ఉచిత ఆరోగ్య ఆరోగ్యశ్రీ సేవలను నిరుపేదలకు అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని పేర్కొన్నారు. ఎన్నికల అనంతరం త్వరలో కూడా రైతుబంధు 2 లక్షల రుణమాఫీ అమలు చేయడం జరుగుతుందని ముఖ్యమంత్రి ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని రైతులకు ఎప్పుడు అన్యాయం చేయాలని ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలు నష్టపోయిన రైతులకు కూడా పరిహారం అందిస్తుందని కూడా భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## నగదు స్వాధీనం..



**దండేపల్లి, ఏప్రిల్ 28(ప్రజా దర్బార్) :**
పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా వాహన తనిఖీలలో భాగంగా దండేపల్లి మండలం గూడెం చెక్ పోస్ట్ వద్ద రాయపట్నం నుండి లక్సెటిపేట కు వస్తున్న బోలోరా వాహనంలోని ఇద్దరు వ్యక్తుల వద్ద ఏలాంటి అధారాలు లేకుండా తీసుక వెళ్తున్న రూ. 1లక్షల 30వేల 500 ను పట్టుకున్నట్లు దండేపల్లి ఎస్సై లింగంపెల్లి భూమేష్,ఎస్ ఎస్ టి స్టాటిక్ సర్విలాన్స్ టీం సభ్యులు తెలిపారు. ఈ తనిఖీలలో ఎస్ ఎస్ టి టీం ఇన్చార్జ్ విజయ్ ప్రసాద్,లక్షెటిపేట ఎఎస్సై రాజేందర్, సీఆర్పి సిబ్బంది పాల్గొన్నారు.

## డంప్ యార్డులో ఎగిసిపడ్డ మంటలు




**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 28 (ప్రజా దర్బార్):**
క్యాతన్ పల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ డంపింగ్ యార్డులో శనివారం మంటలు చెలరేగాయి. పొగతో మొదలై మంటలు చెలరేగడంతో మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ అధికారులతో మాట్లాడి ఫైరింజన్లు, సింగరేణి ఓపెన్ కాస్ట్ నుండి వాటర్ ట్యాంక్లను తెప్పించారు. డంప్ యార్డ్ పక్కన సింగరేణి (పాత)కోల్ యార్డ్ వైపుకు మంటలు చెలరేగడంతో యంత్రం సహాయంతో మంటలు వ్యాప్తి చెందకుండా అడ్డుకున్నారు. మంటలు పెద్ద ఎత్తున ఎగిసిపడటంతో ఆ ప్రాంతమంతా పొగ కమ్ముతోంది. సుమారు 5గంటలు కష్టపడి అగ్నిమాపకశాఖ అధికారి దేవేందర్ మున్సిపాలిటీ, సింగరేణి సిబ్బందితో కలిసి మంటలను అదుపులోకి తీసుకున్నారు. డంప్ యార్డుకు మంటలు అంటుకోవడంతో ప్రమాదకరమైన విష వాయువులు గాలిలో కలుస్తున్నాయని దీనివల్ల కళ్ల మంటలు,ఊపిరితిత్తుల సమస్యలు, చర్మ వ్యాధులతో ఇబ్బంది పడుతున్నమని రెండోవ వార్డు ప్రజలు వాపోతున్నారు. మున్సిపల్ కమిషనర్తో పాటు ఎస్సై రాజశేఖర్, సింగరేణి సెక్యూరిటీ అధికారి రవి,రెండోవ వార్డు కౌన్సిలర్ సుధాకర్ అక్కడే ఉండి పరిస్థితిని పర్యవేక్షించారు. వేసవి కావడంతో డంపింగ్ యార్డులో చెత్తకు నిప్పు అంటుకుందా లేక ఎవరైనా సిగరెట్లు తాగి వేయడం వలన మంటలు అంటుకున్నాయా అనే కోణంలో మున్సిపల్ అధికారులు ఆరా తీస్తున్నారు.

## పశువులు, పక్షుల దాహం తీర్చేందుకు మన వంతు సహకారం అందించాలి

### జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



**రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 28, ప్రజాదర్బార్ ప్రతినిధి:**
పశువులు, పక్షుల దాహం తీర్చేందుకు మనవంతు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వేసవికాలం ఉష్ణోగ్రతలో పెరుగుతున్న నేపథ్యంలో మూగజీవాలు చుక్క నీటి కోసం మైళ్ళ దూరం ప్రయాణిస్తూ ప్రాణాలు కోల్పోతున్నాయని, పక్షి జాతుల్లో కొన్ని అంతరించిపోవడానికి వేసవి కూడా ఒక కారణమని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయని, ఇలాంటి పరిస్థితుల్లో పక్షులు పశువుల దాహం తీర్చడానికి మన వంతు సహకారం మనమంతా చేయాలని , మన ఇంటి ప్రాంగణంలో గిన్నెలో నీళ్ల ఏర్పాటు చేయాలని కలెక్టర్ కోరారు. జిల్లాలోని పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువుల, పక్షుల సంరక్షణకు కావాల్సిన ఆహారం నీళ్లు షెల్టర్ ఇతర వైద్య సహకారం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, అదేవిధంగా పశువుల సంక్షేమ సంస్థలు, పశు ప్రేమికులు వివిధ స్వచ్ఛంద సంస్థల సహకారంతో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రతి ఒక్కరు ఇంటి వద్ద గిన్నెలో నీళ్లు పెట్టడం వల్ల కొంత వారి దాహార్తిని తీర్చగలుగుతామని ఆ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.

## వేసవితాపం... ఉపశమనం

### బాత్ టబ్బులో పిల్లల కేరింతలు

**నిర్మల్,ఎప్రిల్ 28 (ప్రజాదర్బార్)**
వేసవి తాపం నుండి ఉపశమనం పొందేందుకు పెద్దలు ఏసీలు, కూలర్లను ఆశ్రయిస్తుండగా చిన్న పిల్లలు బాతు టబ్బుల్లో ఆడుతూ వేసవి తాపం నుండి ఉపశమనాన్ని పొందుతున్నారు. పాఠశాలకు సెలవులు రావడంతో ఎండల తీవ్రతకు బయటికి వెళ్లలేక ఇంట్లోనే బాత్ డబ్బుల్లో ఆడుకుంటూ వేసవి తాపం నుండి ఉపశమనాన్ని పొందడంతో పాటు కాలక్షేపాన్ని చేస్తున్నారు.



# లోకసభ ఎన్నికలలో బిఆర్ఎస్ హవా ..

### భువనగిరి గడ్డపై బిఆర్ఎస్ జెండా ఎగురవేస్తాం

### ఇబ్రహీంపట్నం, మంచాల మండలాల్లో ఇంటింటికి ముమ్మర ప్రచారం





**ఇబ్రహీంపట్నం, ప్రజాదర్బార్ :**
ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు రోజురోజుకు తమ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పెట్టుకొని ప్రతి గ్రామంలో ప్రచారం చేసుకుంటూ ఈ ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పెట్టుకుని కష్టపడి ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. ఆదివారం రోజు ఇబ్రహీంపట్నం పరిధిలోని తులే కలాన్, దండుమైలారం గ్రామాల్లో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, మంచాల మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలో పార్టీ మండల అధ్యక్షుడు చీరాల రమేష్ లు పార్టీ నేతలతో కలిసి ఇంటింటికి తిరిగి ముమ్మరంగా ప్రచారం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా భువనగిరి లోక్సభ అభ్యర్థి క్యామ మల్లేష్ కి మద్దతుగా గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ఎల్లమ్మ అలయం వద్ద కొబ్బరి కాయ కొట్టి ఇంటి ఇంటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పాలన విధానాన్ని వివరిస్తూ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటిలు 420 హామీలు అమలు చేయాకుండ ప్రజలను మభ్యపెట్టి రాష్ట్రం లో అవగాహనలేని పాలన నడిపిస్తున్న కాంగ్రెస్ ను బొంద పెట్టాలన్నారు. దేశంలో కేంద్ర ప్రభుత్వాన్ని మేడలు వంచి నిలదీసే శక్తి ఒక్క కేసిఆర్ బిఆర్ఎస్ పార్టీ కి మాత్రమే ఉందని కావున పార్లమెంటులో మన గొంతు వినిపించడానికి బలహీన వర్గాల నాయకుడూ క్యామ మల్లేష్ కారు గుర్తు పై ఓటు వేసి భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మొద్దు సికిందర్ రెడ్డి, ఆరుట్ల బిఆర్ఎస్ పార్టీ అద్యక్షుడు పున్నం రాము,బైకని మహేందర్ యాదవ్, మాడు గుల కృష్ణ, చిందం రఘుపతి, ఇబ్రహీంపట్నం మాజీ డెరైక్టర్ జానిపాష, నూతనగంటి శేఖర్, మొర్రి ఐలయ్య, చిందం జంగయ్య, కొండూరు మల్లేష్, లాలగారి జంగయ్య, మంకు వినోద్, బుచ్చి రాములు, పంబాల దాసు, చెరుకు రామచెంద్రి, సిద్దగోని రమేష్, మెడికల్ శ్రీను, తలారి సతీశ్, మధుకర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, బొద్రమోని అంజి, బోయినీ నర్సింహా, బోడ్డు కుమార్, అనగళ్ళ రమేష్, కిరణ్ గడ్డం అశోక్ యువ నాయకులూ పోలమోని శ్రీకాంత్, కొత్తపల్లి సాయి, పంబాల సాయి, అనగళ్ల వేణు, సుంకరి నిఖిల్, శ్రీకాంత్, బాలం కిట్టు,సంతోష్ రెడ్డి శ్రామిక్, బాహుబలి శివ, బాలం మహేష్, నూతనగంటి రాజు, ప్రవీణ్, అవ పర్వతాలు, చెరుకు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి మోదీతోనే సాధ్యం ..



### బీజేపీకే జై కొడుతున్న జనం

### వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్ వడ్ల నందు

**వికారాబాద్ జిల్లాప్రతినిధి, ఏప్రిల్28(ప్రజాదర్బార్)**
గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులన్నీ మోడీ ప్రభుత్వం ఈ ప్రవేశపెట్టినవే అని వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కో ఆర్డినేటర్ వడ్లనందు అన్నారు.ఆదివారం చేవెళ్ల బిజెపి పార్టీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డికి మద్దతుగా ఆయన తనయుడు విశ్వజిత్ రెడ్డి తో కలిసి వికారాబాద్ మండల పరిధిలోని పెద్దిమడుగు, నారాయణపూర్, ఫుల్ మద్ది, ఎర్రవల్లి, మదనపల్లి, మైలార్ దేవరపల్లి, పీలారం, రాళ్లచిటంపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వడ్ల నందు మాట్లాడుతూ....గ్రామాలలోని సిసి రోడ్లు,వైకుంఠధామాలు, పార్కులు, వీధిలైట్లు, పెంచిన ఉపాధి డబ్బులు, ఇలా చెప్పుకుంటూ పోతే అనేక అభివృద్ధి పథకాలు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వేనని తెలిపారు.గతంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు నమ్మించి మోసం చేసి అధికారంలోకి వచ్చారని, ఈసారి మాత్రం పక్క కేంద్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి వస్తుందని, చేవెళ్లలో బీజేపీ జెండా ఎగురుతుందన్నారు. పొద్దుతిరుగుడు పువ్వాలే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి పార్టీలు మారి ప్రజలను మోసం చేస్తున్నారన్నారని మండిపడ్డారు.రంజిత్ రెడ్డి చెప్పే మాటలు నమ్మొద్దన్నారు.రాబోయే యువతరం బాగుండాలంటే కమలం పువ్వుకు ఓటేసి చేవెళ్ల పార్టీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. స్థానికంగా నేను ప్రజలకు అందుబాటులో ఉంటూ అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నానని , ఎవరికి ఏ కష్టం వచ్చినా ఒక్క ఫోన్ కాల్ చేస్తే చాలు మీ కష్టం నా కష్టంగా భావించి నీ వెంబడి ఉంటానని వడ్ల నందు తెలిపారు.మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ పని అయిపోయిందని,ఇక ఆయన గురించి మాట్లాడుకోవడం అంత మంచిది కాదన్నారు.గత 18 ఏళ్లుగా ప్రజల సేవలోనే ఉన్నానని ఎంతోమంది నిరుద్యోగతకు ఉపాధి అవకాశాలు కల్పించానని తెలిపారు. ఇతర పార్టీలో నాయకులు వస్తే రానివ్వండి వారు ఇచ్చింది తీసుకోండి ఓటు మాత్రం బిజెపికి వేయండని ప్రజలను కోరారు.విశ్వేశ్వర్ రెడ్డి గెలిస్తే కేంద్ర మంత్రి అయ్యే అవకాశాలున్నందున ఆయనను లక్ష మెజార్టీతో గెలిపించి పంపిస్తే మన ప్రాంతమంతా అభివృద్ధి చెందుతుందన్నారు. ఒక్కసారి ఆలోచించి ఓటేయాలని అన్నారు.కొండ విశ్వేశ్వరరెడ్డి తనయుడు విశ్వజిత్ రెడ్డి మాట్లాడుతూ... మా నాన్నను గెలిపిస్తే ప్రజలకు సేవ చేస్తారని,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డిని గెలిపిస్తే స్కాములు చేస్తారని చెప్పారు.ఎంపీగా కొండ విశ్వేశ్వరరెడ్డి ఉన్నపుడు చేసిన అభివృద్ధి మాత్రమే గ్రామాలలో కన్పిస్తుందని,రంజిత్ రెడ్డి గ్రామాలకు ఒక రూపాయి నిధులు ఇవ్వకుండా గ్రామాల అభివృద్ధి కుంటు పడేలా చేశారని విమర్శించారు.ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, ఇంచార్జ్ సత్యనారాయణరెడ్డి, జనరల్ సెక్రెటరీ పవన్ రెడ్డి, శివరాజ్ గౌడ్, జిల్లా యువ మోర్చా అధ్యక్షుడు చరణ్ రెడ్డి, వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గెలుపు ఖాయం



**నిజాంసాగర్ (జుక్కల్)ఏప్రిల్ 28, ప్రజాదర్బార్:**
జహీరాబాద్ పార్లమెంట్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సురేష్ కుమార్ షెట్కార్ గెలుపు ఖాయమని కామారెడ్డి జిల్లా వీర శైవ లింగాయత్ కార్యదర్శి మల్లప్పపటేల్ అన్నారు. ఆదివారం పిట్లం మండలం ఖంబాపూర్ గ్రామంలో వీరశైవ లింగాయత్ లకు ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2009 సంవత్సరంలో ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డిని ఒప్పించి వీర శైవలింగాయత్ లను బీసీ డి లోకి మార్చేందుకు సురేష్ కుమార్ షెట్కార్ కృషి చేశారని తెలిపారు. లింగాయత్ సమాజానికి బీసీ లోకి తీసుకు రావడం వల్ల ఎంతో మంది రాజకీయంగా,విద్యాపరంగా లబ్ధి పొందుతున్నారని తెలిపారు. జుక్కల్ నియోజక వర్గంలో చాల మంది లింగాయత్ లు సర్పంచ్, ఎంపిటిసి, జడ్పీటీసీ,ఎంపీపీ లు గా పదవులు పొందారని తెలిపారు. సిఎం రేవంత్ రెడ్డిని ఒప్పించి లింగాయత్ లకు రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయించారని తెలిపారు. ఈ కార్పొరేషన్ ద్వారా లింగాయత్ లకు ఆర్థిక సహాయం అందుతుందన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణం కల్పించడం జరిగిందన్నారు.గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందన్నారు. నిరుపేదలకు ఆరోగ్యశ్రీ పథకం కింద 10లక్షల వరకు ఉచిత వైద్యం అందించేందుకు కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. 500 రూపాయలకే సిలిండర్ గ్యాస్ వంటి పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటేసి ,సురేశ్ కుమార్ షెట్కార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. జుక్కల్ నియోజక వర్గాన్ని ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు, ఎంపీ అభ్యర్థి సురేష్ కుమార్ షెట్కార్ కృషితో అభివృద్ధి చేసుకుంటామని తెలిపారు. ఈ కార్య క్రమంలోలింగాయత్ నాయకులు హన్మాండ్లు పటేల్, మందారపు నాగప్ప, మందారపు లింగప్ప, మందా రపు హన్మప్ప తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి



**చేవెళ్ల ఏప్రిల్ 28( ప్రజాదర్బార్)**
చేవెళ్ల పార్లమెంటు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలుపుకు ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పామేనా భీమ్ భరత్ సూచించారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం శంకర్పల్లి మండలం పిల్లిగుండ్ల గ్రామ మాజీ సర్పంచ్ జంగంపేట సత్యనారాయణ రెడ్డి చేవెళ్ల నియోజకవర్గం బీఆర్ఎస్ యూత్ జనరల్ సెక్రెటరీ జంగంపేట కాంతి రెడ్డి బీఆర్ఎస్ గ్రామ పార్టీ నాయకులు భీమ్ భరత్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ఇంటింటికీ ప్రచారం చేస్తూ రంజిత్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక
MONDAY, 29 APRIL 2024

# మొదటి పేజీ తరువాయి

## రేవంత్ నీకు దమ్ము ధైర్యం ఉంటే.. కిషన్‌రెడ్డి సవాల్

అర్థం చేసుకోవచ్చునని చెప్పారు. ఏ రంగంలో అయినా.. మోదీ పాలనను తప్పు పట్టే అవకాశం లేకుండా అభివృద్ధి చేశారని వివరించారు. రేవంత్‌కు కల వచ్చిందో.. రాహుల్‌కు కల వచ్చిందో.. మా ఎజెండాను వారే చెబుతున్నారని ఎద్దేవా చేశారు. బీజేపీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తారని కాంగ్రెస్ పార్టీ గోబెల్స్ ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. మీరు చేస్తున్న తప్పుడు ప్రచారానికి సంబంధించి ఒక్క సాక్షాన్ని అయినా చూపించాలని రేవంత్ రెడ్డిని ఆయన డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లను నీరు గార్చింది, మతపరమైన రిజర్వేషన్లను అమలు చేస్తూ బీసీలకు విద్య, వైద్యాన్ని అందకుండా చేస్తోంది కాంగ్రెస్ పార్టీనేని తెలిపారు. కేంద్రంలో బీజేపీ మూడోసారి అధికారంలోకి వస్తుందనే భయంలో కాంగ్రెస్ కల్లిబొల్లి మాటలు చెబుతోందన్నారు. కాంగ్రెస్ పార్టీ బట్ట కాల్చి మీద వేసే ప్రయత్నం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిద్దిపేటలో అమిత్ షా చేసిన ఉపన్యాసాన్ని కాంగ్రెస్ మార్ఫింగ్ చేసిందని ఆరోపించారు. ఆ పార్టీ పరిస్థితి ఎంత దిగజారిందో దీని ద్వారా అర్థమవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ తొండి ఆట ఆడుతోందన్నారు. అన్ని కులాలకు రిజర్వేషన్లు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ ఎజెండా అని సీఎం రేవంత్ అంటున్నారు. కానీ రాష్ట్రంలో బీసీలకు మాత్రం అన్యాయమే జరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వారికి సైతం రిజర్వేషన్లు అందాలంటే అది బీజేపీ వల్లే సాధ్యమని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారంలో రేవంత్‌కు ఏం చెప్పాలో కూడా అర్థం కాని పరిస్థితి నెలకొందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని చెప్పలేదన్నారు. అలాగే తమ ప్రధాని అభ్యర్థి ఎవరో కూడా చెప్పలేని స్థితిలో ఆయన ఉన్నాడని చెప్పారు. ఇక రాహుల్ సమర్థ నాయకుడని కూడా చెప్పలేని పరిస్థితి రేవంత్ రెడ్డిదన్నారు. అదే విధంగా సోనియాగాంధీ ఇటలీలో కాదు.. భారత్‌లో పుట్టిందని కూడా చెప్పలేదన్నారు. ఆరు గ్యారెంటీలు అమలు చేస్తున్నామని చెప్పి కూడా ఓట్లడగ లేని పరిస్థితిలో రేవంత్ ఉన్నాడన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి ఎక్కడా స్పందనలేదన్నారు.

## మనలో మనకే పడకే ఓడిపోయాం : కేటీఆర్

పిరం చేసిన పిరమైన ప్రధాని.. మోదీ అని విమర్శించారు. మతం పేరుతో ప్రజల మనసుల్లో విషం నింపుతున్నారని, అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్కు కనీసం వంద మందికి పైగా కార్యకర్తలు ఉన్నారని తెలిపారు. అదే బీజేపీ ఒకరిద్దరున్నా వాళ్లు పెత్తనం చెలాయిస్తున్నారని అన్నారు. ఆ ఒక్కరిద్దరిపై బీఆర్ఎస్ పైచేయి సాధించలేకపోతోందని పేర్కొన్నారు.

## శంషాబాద్ విమానాశ్రయంలో చిరుత సంచారం

ఎయిర్ పోర్ట్ ప్రహరీ దూకడం.. చిరుతతో పాటు రెండు చిరుత పిల్లలు కూడా ఉన్నట్లు సమాచారం. ఎయిర్ పోర్ట్ ప్రహరీ దూకుతుండగా ఫెన్సింగ్ వైర్లకు చిరుత తగలడంతో ఎయిర్‌పోర్ట్ కంట్రోల్ రూమ్‌లో అలారం మోగింది. కంట్రోల్ రూమ్ సెక్యూరిటీ అధికారులు అప్రమత్తమయ్యారు. చిరుత విమానాశ్రయం గోడ దూకి గోల్కొండ, బహదూర్ గూడ వైపు వెళుతున్నట్లు కనిపించింది.

## వంద రోజుల్లోనే ప్రజల నుండి విశ్వాసం కోల్పోయిన పార్టీ కాంగ్రెస్

### ఆదిలాబాద్ పార్లమెంట్ బి.ఆర్. ఎస్ .అభ్యర్థి. ఆత్రం సక్కు.






**ఆదిలాబాద్ ,ప్రజా దర్బార్, ఏప్రిల్ 28,2024:**
ఆదిలాబాద్ పట్టణంలో బి ఆర్ ఎస్ పార్టీ తమ ఎంపీ ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తిస్తుంది. అందులో భాగంగానే బుక్తాపూర్ లో చేపట్టిన ప్రచారంలో ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు మున్సిపల్ చైర్మన్ గారు పాల్గొన్నారు. గడపగడపకు తిరుగుతూ ఓటర్లను కలుస్తూ కారు గుర్తుకు గెలిపించాలని సూచించారు. అనంతరం ఆత్రం సక్కు మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ కెసిఆర్ నాయకత్వంలో బడుగు బలహీన వర్గాలకు ఉన్నతమైన విద్యకు ప్రాధాన్యం కల్పించి అలాగే వారి కుటుంబంలో సంక్షేమ పథకాలను అందించి ప్రతి కుటుంబం కు అండగా నిలిచిందన్నారు.. మోసపూరిత హామీలతో గద్దెరెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురి చేయడమే కాకుండా సంక్షేమ పథకాలు అందించడం పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలు ప్రజలు పూర్తిగా గమనిస్తున్నారని ఈనెల 13న నిర్వహించే ఎంపీ ఎన్నికల్లో ప్రజలు కార్ గుర్తుకు బ్రహ్మరథం పడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. పండ్ల శ్రీనివాస్,స్వరూప రాణి బుడగం మమత, రామ్ కుమార్, నవతె శ్రీనివాస్, కరుణ,తదితరులు పాల్గొన్నారు.


## ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలి: వ్యయ పరిశిలకులు ధీరజ్ సింగా



**వరంగల్ ప్రతినిధి (ప్రజాధర్బార్) ఏప్రిల్ 28 :**
ప్రతి వాహనాన్ని నిశితంగా పరిశీలించాలని వరంగల్ పార్లమెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకులు ధీరజ్ సింగా అధికారులకు సూచించారు.లోకసభ ఎన్నికల నేపద్యంలో ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు ధీరజ్ సింగా పేర్కొన్నారు.ఆదివారం 107 వర్షన్నపేట అసంబ్లీ సెగ్మెంట్ పరిధి నెక్కొండ మండలంలోని చింత నెక్కొండ చెక్ పోస్టు,భూపాలపల్లి నియోజక వర్గ పరిధిలోని టేకుమట్ల మండలంలోని గరిమెల్లపల్లి, రేగొండ మండల పరిధిలోని చెన్నాపూర్ లలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రిజిస్టర్లు పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. సరైన ఆధారాలు లేకుండా ఉన్న నగదును స్వాధీనం చేసుకోవాలని తెలిపారు. వాహన రాకపోకలు గమనించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. అప్రమత్తతో చెక్ పోస్ట్ ల వద్ద విధులు నిర్వహించాలని సూచించారు.అనుమానాస్పద వాహనాల పట్ల వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.24 గంటల నిరాటంకంగా చెక్ పోస్టు ల్లో పటిష్ఠ నిఘా ఉండాలని ఆయన పేర్కొన్నారు. పట్టుకున్న నగదు సీజర్ కమిటీ విచారణ చేపట్టి సక్రమంగా ఉన్నట్లయితే విడుదల చేయాలని తెలిపారు. ఎన్నికలు దగ్గర పడుతున్నందున అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. వాహన తనిఖీ విడియో గ్రఫీ చేయాలన్నారు. ప్రలోభాలకు గురి చేసే చర్యలను అరికట్టేందుకు నిత్యం గట్టి నిఘా ఉంచాలని, అక్రమ మద్యం, నగదు సరఫరా కాకుండా పటిష్టంగా నిఘా పెట్టాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు ఖచ్చితంగా పాటించాలన్నారు. సహాయ వ్యయ అధికారి నాగ నారాయణ, స్టాటిక్ సర్వేలేన్స్ టీం సభ్యులు,ఎల్ ఓ నయీమ్ తదితరులు ఉన్నారు.

## బిజెపిలో చేరిన టిఆర్ఎస్ కాంగ్రెస్ నాయకులు

### 14వ డివిజన్ నాయకులను ఆహ్వానించిన ఆరూరి రమేష్



**వర్ధన్నపేట/ ప్రజా దర్బార్ ఏప్రిల్ 28:**
గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వర్ధన్నపేట నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు చెందిన పలువురు కార్యకర్తలు బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. 14వ డివిజన్ చెందిన బిజెపి నాయకులు ముడుసు నరసింహ ఆధ్వర్యంలో జరిగిన ఈ చేరికలకు ముఖ్యఅతిథిగా వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్, రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు బిజెపి పార్టీలోకి స్వాగతం పలికి పార్టీ కండువా కప్పినారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులకు ఆరూరి రమేష్ గెలుపుకు శక్తి వంచన లేకుండా ప్రయత్నిస్తామని,కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో 14 డివిజన్ ఇంచార్జి బన్న ప్రభాకర్,రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మళ్ళాడి తిరుపతి రెడ్డి, రాష్ట్ర కిషన్ వచ్చా ప్రతినిధి బండి సాంబయ్య, దండు చక్ర పాణి, దామెర సాధానందం, దామెర అశోక్, సౌరం రాజు,కన్నా బోయిన మాధవి,మహంకాళి, సునీల్ బొమ్మగాని సుధాకర్,ఓట్స్ దేవేందర్, శివ పత్రి సుభాష్ పత్రియాక స్వామి కోరుట్ల శ్రీనివాస్,చల్లరాజు తరల కుమార్,మంతెన చిరంజీవి,శ్రీను,దేవిక, అపర్ణ,కార్యకర్తలు పాల్గొన్నారునాయకులు పాల్గొన్నారు.

# రాబోయే 10 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుంది

## పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ప్రజలు ఆదరించాలి

### కాంగ్రెస్ సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి

**చేవెళ్ల, ఏప్రిల్ 28( ప్రజా దర్బార్ )**
రాబోయే పది సంవత్సరాలు రాష్ట్రంలో మరియు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుభిషి మేనేజింగ్ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం రోజున రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం శంకర్పల్లి మండలం పిల్లిగుండ్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సత్యనారాయణ రెడ్డి మరియు వారి అనుచరులు వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేసే అభివృద్ధి కార్యక్రమాలను చూసే ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. గత పాలకులల కాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ, రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకెళు తున్నారని అన్నారు. ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లో పై ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీని నెరవేరుస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని ఆయన అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎక్కువ సీట్లు గెలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు శంకరమ్మ విట్టలయ్య, పద్మ భూపాల్ రెడ్డి, మల్లారెడ్డి మరియు యూత్ నాయకులు కాంత్ రెడ్డి, రమేష్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.



## మావల గ్రామంలో ఇంటింటా కాంగ్రెస్ ప్రచారం చేసి సుగుణక్క గెలిపించాలని కోరిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి"



**ఆదిలాబాద్ ,ప్రజా దర్బార్, ఏప్రిల్ 28,2024:**
ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి ఆత్రం సుగుణక్కకి మద్దతుగా మావల గ్రామంలో ఇంటింటి ప్రచారం లో తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి పాల్గొనడం జరిగింది. గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ పలువురు రైతులను, వృద్దులను, మహిళలను, యువతను కలిసి కాంగ్రెస్ పార్టీ న్యాయ పత్ర మేనిఫెస్టో అంశాలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, మావల మండల అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, %ఎశీ%-ఆప్షన్ మెంబర్ రహీమ్ ఖాన్, యువజన జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు రెండ్ల రాజన్న, ప్రభాకర్,సంటేన్న, మద్దెల శ్రీనివాస్, ఫిరోజ్ ఖాన్, లస్మన్న, రాజేందర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు




**చేవెళ్ల ఏప్రిల్ 28 (ప్రజా దర్బార్ )**
కాంగ్రెస్ పార్టీ తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పామేన భీమ్ బరత్ స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండలం చిలుకూరు మాజీ సర్పంచ్ తోపాటు వివిధ పార్టీల నుంచి వందమంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి వారిని పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని పేర్కొన్నారు. రైతులకు రైతు భరోసా రెండు లక్షల రుణమాఫీ త్వరలో అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎంపీ అభ్యర్థిని గెలిపిస్తేనే కేంద్రం నుంచి అభివృద్ధి నిధులు పెద్ద ఎత్తున వచ్చి అభివృద్ధిజరుగుతుందని పేర్కొన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున కేంద్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే అనుకున్న మీద అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు.

## మొయినాబాద్ మండలంలో బిజెపి ఇంటింటి ప్రచారం



**చేవెళ్ల ఏప్రిల్ 28 (ప్రజా దర్బార్)**
చేవెళ్ల బిజెపి పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలిపించేందుకు ప్రతి ఒక్క నాయకుడు కార్యకర్త కృషి చేయాలని మొయినాబాద్ మండల బిజెపి అధ్యక్షుడు మామిడి మధుసూదన్ రెడ్డి పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండలం అప్పారెడ్డి గూడ పెద్దమంగళారం గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలే కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపుకు ధోహదం చేస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులకు జిల్లా సీనియర్ నాయకుడు గున్నాల గోపాల్ రెడ్డి పట్ల ప్రభాకర్ రెడ్డి అప్పారెడ్డి గూడ సర్పంచ్ గ్రామ అధ్యక్షుడు సురేష్ పవర్ జిల్లా కార్యదర్శి శోభ రాజు బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజమల్లేష్ పడమటి మోహన్ రెడ్డి దోమ కృష్ణా ప్రతాపరెడ్డి శ్రీకాంత్ ఎల్లేష్ గౌడ్ కే రఘు జై వెంకటేష్ రాజేందర్ యువమోర్చా నాయకుడు శివప్రసాద్ 10 శివకుమార్ చాకలి రాము ఓ బి సి మండల అధ్యక్షుడు అశోక్ యాదవ్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని అండాపూర్ గ్రామంలో టీఆర్ఎస్ మరియు కాంగ్రెస్ పార్టీలో నుంచి దాదాపు 100 మంది కార్యకర్తలు బిజెపిలో చేరారు. పార్టీలో చేరిన వారిలో మాజీ ఎంపీటీసీ రామ్ రెడ్డి సామ నారాయణరెడ్డి మల్లేష్ యాదవ్ మరియు వార్డు మెంబర్ పాల్గొన్నారు.




## మరకత శ్రీలక్ష్మీ గణపతి దేవస్థాన అష్టమ వార్షిక బ్రహ్మోత్సవాలు పూర్ణాహుతితో ముగింపు

**అల్వాల్, ఏప్రిల్ 28 (ప్రజాదర్బార్):**
అల్వాల్ పట్టణ పరిధి కానాజిగూడలోని మరకత శ్రీలక్ష్మీ గణపతి దేవస్థానం అష్టమ వార్షిక బ్రహ్మోత్సవాలు ముగిశాయి. మరకత శ్రీలక్ష్మీ గణపతి స్వామికి సుప్రభాత సేవ, విశేషాలు హోమాలు, మహా పూర్ణాహుతి, కుంబాభిషేకం, శిఖరాభిషేకం, పుష్పయాగం భక్తులచే మహా లింగార్చనలను ఆలయ వ్యవస్థాపకులు కార్యనిర్వాకులు మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి గావించారు. బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న వారికి నవగ్రహా దోషాలు కలి దోషాలు తొలగి, ధన ధాన్య సమృద్ధి అభీష్ట సిద్ధి ఆటంకాలు తొలగి సకల శ్రేయస్సులు కలుగుతాయని శాస్త్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకట్రావు దంపతులు, శ్రియ, సిద్ధూ, భక్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి ఓటుతో బుద్ధి చెప్పాలి..!!

## బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు..



**జూలూరుపాడు ఏప్రిల్ 28 (ప్రజాదర్బార్)**

పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ జూలూరుపాడు మండల కేంద్రంలో మదన్ లాల్ క్యాంప్ కార్యాలయం నందు ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా భద్రాద్రి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సాధ్యం కాని హామీలిచ్చి ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వొచ్చిన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంటు ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలని, బంగారు తెలంగాణ కెసిఆర్ తోనే సాధ్య పడుతుందని, ఢిల్లీ లో తెలంగాణ గొంతుక గట్టిగా వినపడాలంటే బి ఆర్ఎస్ ఎంపీ ల సంఖ్య కూడా బలంగా ఉండాలనే క్రమంలో తెలంగాణలో అన్ని పార్లమెంట్ సెగ్మెంట్లలో అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత నాయకులు కార్యకర్తల పై ఉందన్నారు మే 13 న మాజీముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో లోని అన్ని పార్లమెంట్ స్థానాల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకునే దిశగా రాష్ట్రమంతా బస్సు యాత్రలో భాగంగా ఈ నెల 30 న, కెసిఆర్ రోడ్ షో కార్నర్ మీటింగ్ కొత్తగూడెంలో నిర్వహిస్తున్నారని, పార్టీ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని రోడ్ షో కార్నర్ సమావేశం విజయవంతం పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమంలో వైరా మాజీ శాసనసభ్యులు బానోత్ మదన్ లాల్, పార్లమెంట్ సమన్వయకర్త ఆర్ జేసీ క్రిష్ణ, భద్రాద్రి జిల్లా గ్రంథాలయం మాజీ చైర్మన్ దిండిగల రాజేందర్, భద్రాద్రి జిల్లా అధికార ప్రతినిధి లాకావత్ గిరిబాబు, రాష్ట్ర నాయకులు లక్కీ నేని సురేందర్, జిల్లా నాయకులు యల్లంకి సత్యనారాయణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చావా వేంకట రామారావు మాజీ సోసైటి చైర్మన్ పోల్ దాస్ కృష్ణమూర్తి, మాజీ ఎంపీపీ మూడ్ చిట్టిబాబు మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు ఎదలపల్లి వీరభద్రం, సొసైటీ డైరెక్టర్ చాపలమడుగు రామ్మూర్తి, నిమ్మటూరి కనకయ్య, వివిధ హెూదాల్లో ఉన్న మండల నాయకులు బిఆర్ఎస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మళోత్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పై నమ్మకం..!!

## ఎంపీ అభ్యర్థి రఘురామ్ రెడ్డి గెలుపు నల్లేరుమీద నడకే.

## ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బానోత్ బాబు..



**జూలూరుపాడు ఏప్రిల్ 28 (ప్రజాదర్బార్)**

ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురామ్ రెడ్డి. గెలుపు నల్లేరుమీద నడకే అని కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జూలూరుపాడు మండల అధ్యక్షులు బానోత్ బాబు జోశ్యం చెప్పారు. ఈసందర్భంగా బాబు మాట్లాడుతూ. ఉమ్మడి ఖమ్మం జిల్లా గత కొంతకాలంగా కాంగ్రెస్ కంచుకోటగా నిలిచిందని. మేజార్టీ ప్రజలకుతోడు, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి సహకారం లభిస్తుండటంతో తిరుగులేని శక్తిగా నిలుస్తుందని. ఒకవైపు రాజకీయాలు మరోవైపు అభివృద్ధిని రెండింటిన తరాజులో తూచుతూ ప్రజల్లో చెరగని ముద్రను వేసుకున్నారు. అన్నాతమ్ముళ్ళలా ముగ్గురు మొనగాళ్లలా పార్టీ బండిని ఎలాంటి ఆటంకాలు లేకుండా సమర్థవంతంగా ముందుకు నడుపుతున్నారు. అదే పంథాను ఖమ్మం జిల్లాలో ప్రజా సేవలో బాధ్యతలు సమర్ధవంతంగా ప్రజలకోసం పాటు పడుతూ, ఖమ్మం జిల్లా ఎంపీ అభ్యర్థి రఘురామ్ రెడ్డిని గెలిపించి సోనియా గాంధీ కి కానుకగా అందిస్తారని తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి అందెలా కృషి చేస్తాం - సునితా మహేందర్ రెడ్డి

### నరేంద్ర మోడీ, కెసిఆర్ పాలనలపైన ప్రజలలో నమ్మకం పోయింది - ఎమ్మెల్యే సాంబశివరావు

### అల్వాల్ లో సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశం






**అల్వాల్, ఏప్రిల్ 28 (ప్రజాదర్బార్):**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే ఆరు గ్యారెంటీలలో ఐదు గారెంటీలను అమలు చేసిందని, ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తామని మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం అల్వాల్ పట్టణ పరిధి లోతుకుంటలోని శుభశ్రీ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన మల్కాజ్గిరి పార్లమెంటరీ నియోజకవర్గ సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి బాలమల్లేష్ అధ్యక్షతన ఎమ్మెల్యే సాంబశివరావు, చాడా వెంకటరెడ్డి, బోస్, సహదేవ్, సాయిల్ గౌడ్, జంగయ్యలు అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే ఆరు గ్యారెంటీలలో ఐదు గారెంటీలు అమలు చేశామని, ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తామని కమ్యూనిస్టు కార్యకర్తలకు ఆమె హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాల ను చూసి హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు.

ఎమ్మెల్యే సాంబశివరావు మాట్లాడుతూ నరేంద్ర మోడీ పైన కెసిఆర్ పైన ప్రజలలో నమ్మకం పోయిందని, అందుకే కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ కు మద్దతు ఇచ్చి అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో రొయ్యల కృష్ణమూర్తి, దామోదర్ రెడ్డి, నరసింహ, దశరథ్, ఛాయాదేవి, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువత స్వయంశక్తి తో ఎదగాలి

## వ్యాపార రంగంలో రాణించాలి: బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి.





**ఇబ్రహీంపట్నం, ప్రజాదర్బార్ :**

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో యువత స్వయం శక్తితో ఎదిగి వ్యాపార రంగంలో రాణించాలని బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి అన్నారు. యాచారం మండల మండల కేంద్రంలో ఆదివారం రోజు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ తల్లారి మల్లేష్ కుమారుడు నూతనంగా ఏర్పాటు చేసిన లక్ష్మి ప్రియ ట్రెడర్స్ ను భారత రాష్ట్ర సమితి పార్టీ యువనేత శ్రీ మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి(బంటి) స్థానిక పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు. చదువుకొని ఉద్యోగాల కోసం ఎదురు చూస్తూ నిరుత్సాహ పడకుండా, ఖాళీగా గ్రామంలో తిరగకుండా, యువత స్వయం శక్తితో వారికి నచ్చిన రంగాన్ని ఎంచుకొని వ్యాపారంలో రాణించాలని ఆయన అన్నారు. గతంలో ఎంకెఆర్ ఫౌండేషన్ ద్వారా ఎంతోమంది యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించేందుకు ఉచితంగా కోచింగ్ అందించామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య, పార్టీ మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పాశ భాష, పిఎసిఎస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు చిక్కుడు గుండాలు పార్టీ సీనియర్ నాయకులు యాదయ్య గౌడ్ శంకర్ నాయక్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ యువజన సంఘం అధ్యక్షులు జెర్కోని రాజు, మండలి గోపాల్, ప్రవీణ్ కుమార్, సాయి పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి - కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్

**అల్వాల్, ఏప్రిల్ 28 (ప్రజా దర్బార్):**

మహనీయుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని మచ్చబొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ చెప్పారు. ఆదివారం కౌకూర్ గ్రామంలో జై భీమ్ సేన, ఫైట్ ఫర్ రైట్స్ వారి ఆధ్వర్యంలో 14వ వారం నిర్వహించిన జ్ఞానమాల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విశ్వరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు జ్ఞానమాల వేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని చెప్పారు. అనగారిన వర్గాల చైతన్యం కోసం మహాత్ముడు ఎంతగానో కృషి చేస్తారని, వారి బాటలో ప్రతి ఒక్కరు నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు దొంతు లక్ష్మి, హెచ్ మంగా, జి నాగమణి, పి ఉష, దళితరత్న పోతరాజు శ్రీనివాస్. డి ఎం శ్యామ్ రావు, గుమ్మడి బాల నరసింహ, బొగ్గుల రవీంద్రనాథ్, మేకల రమేష్, బొగ్గుల కృష్ణ, శర్మ, పిఎస్ దత్త స్వరూప్, వై రవి, ఎం రాజేందర్, ఎస్ శివకుమార్, డివిజన్ అధ్యక్షులు బొబ్బిలి సురేందర్ రెడ్డి, బింగి రమేష్ యాదవ్, బి సంజీవ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా కంటోన్మెంట్ ఆల్వాల్ సరిహద్దులోని లోతుకుంట క్రాసింగ్ వద్ద ఉన్న విశ్వరత్నం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఆదివారం 60 వ వారం జ్ఞానమాల కార్యక్రమం నిర్వహించారు. సీనియర్ జర్నలిస్టు ఆస శ్రీరాములు విశ్వరత్నం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అల్వాల్ సర్కిల్ పరిధిలోని యాప్రాల్లో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో 16 వ వారం జ్ఞానమాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.



# రాజన్న సిరిసిల్ల సీనియర్ సీపీఐ నేత సామల మల్లేశం కన్నుమూత.. కేటీఆర్ సంతాపం



**సిరిసిల్ల టౌన్, ఏప్రిల్ 28,ప్రజాదర్బార్ ప్రతినిధి:**

సీనియర్ భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు, రాజన్న సిరిసిల్ల జిల్లాలో అర్ధ శతాబ్దంగా కార్మిక ఉద్యమ నాయకులుగా అనేక పోరాటాలలో ముఖ్య భూమిక పోషించిన సామల మల్లేశం (78) ఆదివారం ఉదయం తుది శ్వాస విడిచారు. చేనేత, పవర్ లూమ్, బీడీ, నివేషన స్థలాలు, భూ పోరాటాలకు కార్మిక నాయకులుగా అంకితమై కార్మిక ఉద్యమాలలో కీలకంగా పనిచేసిన సామల అమరత్వం పొందడం కార్మిక వర్గానికి తీరని లోటుగా భావిస్తున్నారు. సిరిసిల్ల నియోజకవర్గం లో కార్మిక వర్గం, పేదల సమస్యల కోసం నిరంతరంగా కొట్లాడిన వ్యక్తి సామల మల్లేశం. సిరిసిల్లలోని రాయిని చెరువును పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఐ పక్షాన కొట్లాడి ఇండ్ల స్థలాలను సాధించుకోవడంలోనూ, సాధించుకున్న స్థలాలకు బద్దం ఎల్లారెడ్డి నగర్ (బివై నగర్) గా నామకరణం చేసుకోవడంలో భాగస్వామ్యం అయ్యారు. సిపిఐ సీనియర్ నాయకులుగా, ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యాక్షులుగా, అర్బన్ బ్యాంకు డైరెక్టర్ గా పనిచేసిన మల్లేశం మున్సిపల్ పాలకవర్గంలో పనిచేయాలన్న కోరిక మాత్రం ఆయనకు నెరవేరలేదు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మల్లేశం నివేషణ స్థలాల పోరాటంలో సాధించుకున్న బివై నగర్ లోని ఇంటిలో కన్నుమూశారు. మల్లేశంకు భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. సామర్ల మల్లేశం మృతి పట్ల మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే కేటీ రామారావుతో సహా అన్ని పార్టీల నాయకులు, కార్మిక నాయకులు సంతాపం తెలిపారు.

# ఈటల రాజేందర్ సమక్షంలో 200 మందితో బిజేపీ చేరిన కౌన్సిలర్ డాక్టర్ గురువెల్లి వెంకటరమణరావు



**కీసర ఏప్రిల్ 28,ప్రజా దర్బార్:**


మేడ్చల్,మల్కాజిగిరి జిల్లా దమ్మాయి గూడ మున్సిపల్ 11వార్డ్ లో కౌన్సిలర్ డాక్టర్ గురువెల్లి వెంకటరమణ రావు ఆధ్వర్యంలో అయ్యప్ప కాలనిలో నూతనంగా ఏర్పాటు చేసిన 11వ వార్డ్ బిజెపి పార్టీ కార్యాలయాన్ని బిజెపి మల్కాజిగిరి లోకసభ అభ్యర్థి ఈటల రాజేందర్ గారు ముఖ్య అతిథిగా విచ్చేసి శనివారం ప్రారంభించా రు.అనంతరం కౌన్సిలర్ డాక్టర్ గురువెల్లి వెంకటరమణ ఆధ్వర్యంలో వార్డులోని వివిధ కాలనీలకు చెందిన సుమారు 200 మందితో ఈటల రాజేందర్ సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఈటల రాజేందర్ కాలనీ వాసులకు పార్టీ కండువా కప్పి బిజెపిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,దేశ ప్రధాని నరేంద్ర మోడీ అభిమానంతో పెద్ద ఎత్తున బిజెపి పార్టీలో చేరడం సంతోషకర మన్నారు.బిజెపిలో చేరికలే విజయానికి సూచిక లాంటిదని,ప్రధాని నరేంద్ర మోడీ దేశాన్ని ఎంతో అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నారని తెలిపారు. లోకసభ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపిస్తే మూడోసారి నరేంద్ర మోడీ ప్రధాని అవుతారని,దేశం మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. నాయకులు కార్యకర్తలు అందరూ సమిష్టిగా ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఇంటింటికి తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు వివరిస్తూ బీజేపీకి ఓటేయాలని కోరాలని చెప్పారు.కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. అంతకుముందు దమ్మాయిగూడలో జరిగిన రోడ్ షోలో కౌన్సిలర్ వెంకటరమణ తో కలిసి ప్రచారం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు,11 వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బోనకల్ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ఎన్నిక

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తాం

### ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు వెంకన్న, శ్రీనివాస్






**మధిర ఏప్రిల్ 28 ప్రజా దర్బార్ ప్రతినిధి**
బోనకల్: జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తామని మండల ప్రెస్ క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సురభి వెంకన్న ( సాక్షి), యార్లగడ్డ శ్రీనివాస్ ( ఆంధ్రప్రభ ) తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఆదివారం నూతన ప్రెస్ క్లబ్ కమిటీని సీనియర్ పాత్రికేయులు తేనె వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎన్నుకున్నారు. అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పదవులతో పాటు కోశాధికారిగా ఆకన పవన్ కుమార్ (ప్రజా పక్షం ), కమిటీ సభ్యులుగా తేనె వెంకటేశ్వర్లు ( నవతెలంగాణ ), తమ్మారపు వెంకటేశ్వర్లు (వార్త), తమ్మారపు బ్రహ్మం( నమస్తే తెలంగాణ మధిర ఆర్సి ఇంచార్జ్ ),పారా శ్రీనివాసరావు (మన తెలంగాణ), రేగళ్ల శ్రీనివాస్( సూర్య ), పోలబోయిన శ్రీకాంత్ (నవ భూమి), కటికల శ్యాంబాబు( ప్రజా దర్బార్ ఆర్సి ఇంచార్జ్ ), యార్లగడ్డ శ్రీను( జనం సాక్షి )ఎన్నికయ్యారు. ప్రెస్ క్లబ్ మండల కమిటీని సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ పాత్రికేయ వృత్తికి గౌరవం పెంచేలా, సామాన్య ప్రజలు,ప్రభుత్వానికి నడుమ వారదుల్లా పనిచేస్తామన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇల్లు ఇప్పించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పదవులు బాధ్యతలను పెంచుతాయని పాత్రికేయ విలువలను కాపాడేందుకు అనునిత్యం చిత్తశుద్ధితో పనిచేస్తామని అందరూ సహకరించాలని కోరారు. సమ సమాజ స్థాపన కోసం, అవినీతి రహిత సమాజాన్ని ఆవిష్కరించడంలో పాత్రికేయ విలువలకు కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. నూతన ప్రెస్ క్లబ్ కమిటీకి పలువురు ప్రజాప్రతినిధులు అధికారులు అభినందనలు తెలిపారు .

# కార్మికులకు నేస్తం.. కాంగ్రెస్ ప్రభుత్వం..

- బీడీ కార్మికులకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తాం
- బీమా సౌకర్యం పై కేంద్రానిదే నిర్ణయం
- ఎంపీగా గెలిపిస్తే కేంద్రంలో ఏ ప్రభుత్వం ఉన్నా మాట్లాడి సాధిస్తాం
- బీడీ టేకదారులకు ఎంపీ అభ్యర్థి వెలిచాల, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి హామీ



**కరీంనగర్ క్రైమ్, ఏప్రిల్28(ప్రజాదర్బార్):**
60 ఏళ్ల పాటు దేశాన్ని పరిపాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల నేస్తాలుగా భావించి, కార్మిక పక్షపాతిగా నిలిచిందని కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు అన్నారు. బీడీ టేకాదారుల ఆత్మీయ సమ్మేళనం కరీంనగర్ లోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి కరీంనగర్ డిసిసి అధ్యక్షుడు, మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ, కాంగ్రెస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తొలుత బీడీ టేకాదార్ సంఘం అధ్యక్షులు వెన్నమనేని సత్యనారాయణ రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టేకాదారులు తమ సమస్యలను ఎమ్మెల్యే కవ్వంపల్లి, ఎంపీ అభ్యర్థి వెలిచాల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎలక్షన్ కోడ్ ముగిసిన తర్వాత ఇందిరమ్మ పథకం కింద అర్హులైన బీడి కార్మికులకు నివాస గృహాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఇక బీమా సౌకర్యానికి సంబంధించి అది ఇన్సూరెన్స్ కంపెనీ రూల్ ప్రకారం నడుస్తుందని, తనను ఎంపీగా గెలిపిస్తే పార్లమెంట్లో ఈ అంశంపై మాట్లాడి సాధించుకుందామని హామీ ఇచ్చారు. నిత్యవసర వస్తువుల ధరలు పెంచి ఇప్పటికే బిజెపి ప్రభుత్వం ప్రజల నడ్డి విడుస్తుందని, మళ్లీ ఒకసారి ఓట్లు అడిగి మోసం చేసేందుకు వస్తున్న బండి సెండ్ చేయకు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. బీడీ కార్మికుల భీమా గురించి 2014లో అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం అప్పటి ఎన్నికల హామీని విస్మరించిన విషయాన్ని గుర్తుంచుకొని బోయినపల్లి వినోద్ కు డిపాజిట్ దక్కకుండా చేసే తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఈ సందర్భంగా టెకాదారులు శాసనసభ్యులు కవ్వంపల్లి, ఎంపీ అభ్యర్థి వెలిచాలకు శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో బీడీ టేకాదారు ఉపాధ్యక్షులు బద్దం ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేదల పక్షపాతి జాహంగీర్ నే గెలిపించండి



**యాదాద్రి(తుర్కపల్లి) ఏప్రిల్ 28(ప్రజాదర్బార్)**
పేద ప్రజల పక్షాన పోరాడే ఎండి జహంగీర్ ను గెలిపించాలని తుర్కపల్లి మండలంలోని ములకలపల్లి గ్రామం లో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళ రాష్ట్ర కన్వీనర్ గొప్పని పద్మ మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా పేద ప్రజల కోసం అనేక పోరాటాలు ఉద్యమాలు నిర్వహించిన జహంగీర్ ను గెలిపించండని కోరారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉపాధి కూలీల పొట్టలు కొడుతూ నిధులకు కోత పెట్టిందని అన్నారు మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని తీసేయాలని ఆలోచన వెనక్కి తీసుకొని పని దినాలు కూడా 200 రోజులు పెంచి గిట్టుబాటు కూలిరేట్లను కట్టించి ఎండ తీవ్రతలకు తట్టుకునే టెంట్లను మంచినీళ్లు తదితర మౌలిక వసతులు కల్పించి ఉపాధి హామీ చట్టాన్ని రక్షించాలన్నారు. మీ అమూల్యమైన ఓటు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై వేసి కమ్యూనిస్టులను చట్ట సభలకు పంపిస్తే ఇలాంటి అనేక చట్టాలను తీసుకురావడానికి దోహదపడుతూ పేద ప్రజల పక్షాన నిలబడే జహంగీర్ నుగెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ మండల నాయకులు సిల్వర్ పెంటయ్య, తూటి వెంకటేశం, దేవరకొండ రాజు, కడియాల నాగులు, కోట నాగరాజ, కోట రవి, లక్ష్మి మణమ్మ తదితరులు పాల్గొన్నారు.



# బిజెపిలో భారీగా చేరికలు

**నిజామాబాద్ ఏప్రిల్ 28' ప్రజా దర్బార్ ప్రతినిధి**
భారతీయ జనతా పార్టీ నిజామాబాద్ జిల్లా పార్టీ కార్యాలయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోహన్ రెడ్డి మేడపాటి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో ఎడపల్లి మండలం జానకంపేట కు చెందినటువంటి ఎంపీటీసీ, ఎడపల్లి మండల టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మంద సంజీవ్ కుమార్ మరియు ఇతర టిఆర్ఎస్ పార్టీకి చెందినటువంటి నాయకులు సుమారుగా 50 మంది భారతీయ జనతా పార్టీలో చేయడం జరిగింది. వీరికి నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి జిల్లా ప్రధాన కార్యదర్శి న్యాలం రాజు . తదితరులు పాల్గొన్నారు

# 2000-2005బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**నేరేడుచర్ల ప్రజా దర్బార్ న్యూస్:**
2004-2005బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం పెంచికల్ దీన్నే పాఠశాలలో ఘనంగా జరుపుకున్నారు వివిధ ప్రాంతాల నుంచి వచ్చినటువంటి స్నేహితులు హితులు వారి వారి గురువుల్ని సన్మానించుకుంటూ వారి వారి అనుభవాలని తెలుపుతూ సందోహ ఆనంద ఉత్సవాలతో సంతోషంగా ఈరోజు ఇంత ఉల్లాసం గడిపారు వివిధ రకాల వంటకాలు వివిధ రకాల ఆటలతో వాళ్ళందరూ కూడా చాలా ఉత్సాహంగా పాల్గొని వారి గురుతర బాధ్యత నెరవేర్చుకున్నారు అలాగే ఈ సందర్భంగా విద్యార్థులు అందరూ కలిసి మైక్ సెట్ ఆగస్టు 15 తారీకు ప్రకటిస్తారని విద్యార్థిని విద్యార్థులు తెలిపారు. ఇలాంటి సందర్భాలు ముందు ముందు జరుపుకోవాలని ప్రతి ఒక్కరు తీర్మానం చేస్తూ ఈ రోజంతా ఉల్లాసంగా గడుపుతూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





# పట్నం సునీత మహేందర్ రెడ్డికి మద్దతుగా ముమ్మర ప్రచారం



**అల్వాల్, ఏప్రిల్ 28 (ప్రజాదర్బార్):**
అల్వాల్ సర్కిల్ అల్వాల్ 134 డివిజన్ పరిధిలో ఆదివారం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సూచనల మేరకు మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని అల్వాల్ డివిజన్ కాంగ్రెస్ కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. ఈ ప్రచారంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు హరిజన వాడ పోచమ్మ గుడి నుండి హరిజన వాడ, మాల బస్తీ, దినకర్ నగర్, వెస్ట్ వెంకటాపూర్, సాయి దుర్గ కాలనీలలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పథకాలను ఇంటి ఇంటికి తిరిగి వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొండల్ రెడ్డీ, సూర్య కిరణ్, రాజసింహా రెడ్డి, నాగేశ్వర్ రావు, బల్వంత రెడ్డి, ఉదయ్ కుమార్, మధుసూదన్, దేవేందర్, నర్సింగ్ రావు, శివ, సుధాకర్ రెడ్డి, నాగన్న, అశోక్, లావణ్య నిర్మల, సుకన్య, దేవమ్మ, వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# బాల్యం నుండి దైవ మార్గాన్ని అలవర్చుకోవాలి




**మోమిన్ పేట ఏప్రిల్ 27 ప్రజా దర్బార్.**
బాల్యం నుండే చిన్నపిల్లలు దైవ మార్గాన్ని అలవర్చుకోవాలని పాస్టర్ తిమోతి సూచించారు. శనివారం బెత్లహేము ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో మోమిన్ పేటలో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలం దృష్టిలో పెట్టుకొని చిన్న పిల్లలు ఎండ బారిన పడకుండా మూడు రోజులు విరామ బైబిల్ పాఠశాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల పరిధిలోని వివిధ గ్రామాల చిన్నపిల్లలకు ఆటలు, పాటలతో పాటు బైబిల్ సందేశాన్ని వినిపించారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సోదరులు, పిల్లల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# మరకత శ్రీలక్ష్మీ గణపతి దేవస్థాన అష్టమ వార్షిక బ్రహ్మోత్సవాలు పూర్ణాహుతితో ముగింపు



**అల్వాల్, ఏప్రిల్ 28 (ప్రజాదర్బార్):**
అల్వాల్ పట్టణ పరిధి కానాజిగూడలోని మరకత శ్రీలక్ష్మీ గణపతి దేవస్థానం అష్టమ వార్షిక బ్రహ్మోత్సవాలు ముగిశాయి. మరకత శ్రీలక్ష్మీ గణపతి స్వామికి సుప్రభాత సేవ, విశేషాలు హెూమాలు, మహా పూర్ణాహుతి, కుంబాభిషేకం, శిఖరాభిషేకం, పుష్పయాగం భక్తులచే మహా లింగార్చనలను ఆలయ వ్యవస్థాపకులు కార్యనిర్వాకులు మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి గావించారు. బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న వారికి నవగ్రహ దోషాలు కలి దోషాలు తొలగి, ధన ధాన్య సమృద్ధి అభీష్ట సిద్ధి ఆటంకాలు తొలగి సకల శ్రేయస్సులు కలుగుతాయని శాస్త్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకట్రావు దంపతులు, శ్రియ, సిద్ధూ, భక్తులు పాల్గొన్నారు.

# ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి మద్దతుగా బిజెపి ఇంటింటా ప్రచారం

**మోమిన్ పేట ఏప్రిల్ 28 ప్రజా దర్బార్.**
చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి మద్దతుగా బిజెపి నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఆదివారం మండల పరిధిలోని దుర్గం చెరువు గ్రామంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు మే 13న జరిగే ఎన్నికల్లో బిజెపికి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యదర్శి నరసింహారెడ్డి, వెంకట్రెడ్డి, మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు వెంకట్, బీజేవైఎం జిల్లా ఆర్టిఐ కన్వీనర్ రఘునాథ్ రెడ్డి, బీజేవైఎం మోమిన్ పేట టౌన్ అధ్యక్షులు హర్షవర్ధన్ రెడ్డి, బూతు అధ్యక్షులు వెంకట్, నగేష్, పార్టీ కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక
MONDAY, 29 APRIL 2024

# డిబిఎల్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలి



## ఎన్ హెచ్ఏఐ నాలుగు వరుసల రహదారిపై బస్ స్టాండ్ లు నిర్మించాలి

## భారత ప్రజాతంత్రం యువజన సమాఖ్య డివైఎఫ్ఐ

## మండల ఉపాధ్యక్షులు చాపిడి పురుషోత్తం

**ఆసిఫాబాద్ : (ప్రజాదర్బార్ జిల్లా ప్రతినిధి)** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలంలో నాలుగు వరుసల రహదారి 2019సం"లో మంజూరు అయింది కానీ ఇప్పటివరకు పూర్తి కాక ముందే డిబియల్ కంపెనీ యాజమాన్యం టోల్ గేట్ ఏర్పాటు చేసి వాహన దారులు నుంచి చలన్లు తీసుకుంటున్నారని చట్ట విరుద్ధమని వెంటనే డిబియల్ కంపెనీ పై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు చాపిడి పురుషోత్తం డిమాండ్ చేశాడు. తక్కలపల్లి,గోలేటి, పులికుంట పుంజుమెరగూడ,నక్కలగూడ, ఇంద్రనగర్, మద్దికుంట, ఎడవెల్లి, కైర్గం,నాలుగు వరుసల రహదారి అనుకొని వెళ్తుందని దానికి డిబీఎల్ కంపెనీ యాజమాన్యం ఆ గ్రామాలకు వెళ్ళే రహదారుల వద్ద బస్టాండ్ లు ఒక చేతి పంపు ఏర్పాటు చేయాలి కానీ ఎక్కడ చేతి పంపు కానీ బస్టాండ్ కానీ ఏర్పాటు చేయలేదన్నారు. హైవే పక్కన చెట్లు లేక ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నందున ప్రజలు నిదకోసం ఇబ్బందులు పడుతున్నారన్నారు. డిబియల్ కంపెనీ యాజమాన్యం ప్రజల పట్ల నిర్లక్షం వహిస్తుందని సంబంధించిన అధికారులు స్పందించి బస్టాండ్ చేతి పంపు ఏర్పాటు చేసే విధంగా డిబియల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ గా డిమాండ్ చేస్తున్నాము. లేని పక్షంలో ప్రజలను కలుపుకొని ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి చాపిడి శివ, ఉపాధ్యకులు చల్లూరు క్రిష్ణ పాల్గోన్నారు.

# 16టైర్ల టిప్పర్ లారీలు తెస్తే అడ్డుకుంటాం..



**టేకులపల్లి, ఏప్రిల్28, (ప్రజాదర్బార్)**
కోయగూడెం ఓసీ పరిధిలో 16 టైర్ల టిప్పర్ లారీలు తెస్తే వాటిని అడ్డుకుంటామని టిప్పర్ లారీ అసోసియేషన్ అధ్యక్షులు నెలవెల్లి నరసింహారావు తెలిపారు. ఆదివారం టిప్పర్ లారీ అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేవోసీ నుంచి ఇల్లందు సిహెచ్ పి కి అతి తక్కువ రేటుకు టెండర్ పొందిన కాంట్రాక్టర్ 16 టైర్ల టిప్పర్ లారీల ద్వార బొగ్గు రవాణా చేసేందుకు కుట్రలు చేస్తున్నారని అన్నారు. స్థానికంగా ఉన్న 14టైర్ల టిప్పర్ లారీల పై ఆధారపడి ఉన్న పదివేల మందిని రోడ్డున పడే పరిస్థితి ఉందన్నారు. 16 టైర్ల టిప్పర్ లారీలు వస్తె తమకు చావే శరణ్యమని, ఆ పరిస్థితిని ఎదుర్కొనేందుకు తామంతా సంఘటీతంగా పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకట్, సురేష్, నరేష్, మోహన్, అక్కు, రామారావు, వీరన్న, రవి, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# బలరాం నాయక్ విజయం కోసం కాంగ్రెస్ శ్రేణులు సైనికులగా పనిచేయాలి

## మాజీ గ్రంథాలయ చైర్మన్ భోగాల శ్రీనివాసరెడ్డి

## దేశంలో మార్పు రావాలి అంటే అది కాంగ్రెస్తోనే సాధ్యం



**భద్రాద్రి కొత్తగూడెం ఏప్రిల్ 28 (ప్రజాదర్బార్)**
పార్లమెంట్ ఎన్నికల్లో భద్రాచలం నియోజకవర్గం లో ఎన్నికల ప్రచార వాహనాలను భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, మాజీ గ్రంథాల చైర్మన్ బోగాల శ్రీనివాస రెడ్డి జెండా ఊపి ప్రచార వాహనాలను ప్రారంభించారు. అనంతరం మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ విజయాన్ని కోరుకుంటూ ఆదివారం భద్రాచల నియోజకవర్గంలోని మాజీ గ్రంథాలయ చైర్మన్ బోగాల శ్రీనివాస్ రెడ్డి సారధ్యంలో కాంగ్రెస్ శ్రేణులు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కొత్త మార్కెట్ లోని ప్రతి వ్యాపారస్తునితో మమేకమవుతూ భద్రాచలం అభివృద్ధిని కోరుకునే ప్రతి ఒక్కరు కూడా కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ఎన్నికల గుర్తు హస్తం గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి పంపించాలని ఆయన ప్రజలను కోరారు. బిజెపి పాలల్లో అస్తవ్యస్తమైన ప్రజా పాలనను గాడిలో పెట్టి,దేశాన్ని అభివృద్ధి బాటలో నడిపించాలంటే అది ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని, బలరాం నాయక్ ని గెలిపించడం ద్వారా, రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అభ్యర్థిత్వాన్ని బలపరచి బిజెపి పాలను అంతమొన్నించాలని ప్రజలను ఆయన కోరారు. ఈ ఎన్నికల ప్రచారంలో ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు రాస మల్ల రాము, అన్నేం రామిరెడ్డి, ఎండి నవాబ్, మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు వసంతాల రాజేశ్వరి, తుమ్మల రాణి, పట్టా కళ్యాణి, పద్మప్రియ, ఓంపోలు దేవకి,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కెసిఆర్ బస్సు యాత్రను విజయవంతం చెయ్యండి.

## బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సతీష్ రెడ్డి.



**పినపాక, ఏప్రిల్ 28, (ప్రజాదర్బార్)**
పార్లమెంట్ ఎన్నికలలో బిఆర్ యస్ పార్టీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు, మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాలోత్ కవిత విజయాన్ని కాంక్షిస్తూ ఈ నెల 30న జిల్లాలో ఎన్నికల ప్రచారానికి విచ్చేస్తున్న మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు బస్సు యాత్రను విజయవంతం చేయాలని పినపాక మండలం బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పగడాల సతీష్ రెడ్డి కోరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు ఆదివారం పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో గల పార్టీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందన్నారు. 30వ తేదీన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు భవాని శంకర్, ఆత్మ కమిటీ చైర్మన్ భద్రయ్య, సహకార సంఘ చైర్మన్ రవి శేఖర్ వర్మ, సొసైటీ వైస్ చైర్మన్ బత్తుల వెంకటరెడ్డి, కొండేరు రాము, ఎంపీటీసీ సత్యం, కో ఆప్షన్ సభ్యులు జహంగీర్, సొసైటీ డైరెక్టర్ కామేశ్వరరావు, రాయల సత్యనారాయణ, సుధాకర్ రెడ్డి, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# నాయక్ పోడు ఆరు సంఘాల అభివృద్ధి బి.ఆర్.ఏస్.పార్టీ తోనే సాధ్యం

## అడెల్లి అమ్మవారిని దర్శించుకున్న మాజీ మంత్రి జోగు రామన్న



**ఆదిలాబాద్ ,ప్రజా దర్బార్ ఏప్రిల్ 28,2024:**
నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలోని అడెల్లి అమ్మవారిని మాజీమంత్రి జోగు రామన్న గారు దర్శించుకున్నారు. అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించరు. అనంతరం నాయక్ పోడ్ సంఘం జిల్లా అధ్యక్షుల సమావేశాన్ని ఏర్పాటు మాజీ మంత్రివర్యులు జోగు రామన్న గారు, మాజీ డిసిసిబి రామ్ కిషన్ రెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం జోగు రామన్న గారు మాట్లాడుతూ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు గెలుపు లక్ష్యంగా పనిచేస్తూ నాయక్ పోడ్ 6కుల సంఘాలు రాజకీయంగా ఆర్థికంగా విద్యాపరంగా ముందుకు వచ్చేందుకు కృషి చేసే మద్దతుగా నిలుస్తుంది అన్నారు. రాజకీయాల్లో నాయక్ పాడు ఆరు కుల సంఘాల ఉన్నత పదవులు రాణించేందుకు కృషి చేస్తుంది అన్నారు . ఆరు కులాలు కూడా ఐక్యతగా రాణించి సంఘ అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ రామ్ కిషన్, మాజీ ఎంపీపీ రాజన్న,గుడిస పోచయ్య,శంకర్, శ్యామ్ రావు,కడప సోనేరావు, పృథ్వి,దుర్వా నగేష్, స్వయం రాందాస్,గేడం భారత్,తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న బీరప్ప జాతరోత్సవాలు

**మునిపల్లి, ప్రజాదర్బార్ :-**
మండలంలోని తక్కడపల్లి గ్రామంలో బీరప్ప జాతరోత్సవాల్లో భాగంగా ఆదివారం నాడు ఘనంగా బోనాల ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పురవీధుల గుండా బోనాలను డప్పు చప్పుళ్ల మధ్య ఊరేగింపుగా వెళ్లి బీరప్ప ఆలయానికి చేరుకొని స్వామివారికి సమర్పించారు. నేడు బీరప్ప కళ్యాణం తక్కడపల్లి గ్రామంలో బీరప్ప జాతరోత్సవాల్లో భాగంగా సోమవారం నాడు బీరప్ప కామరాతిల కళ్యాణం నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ కళ్యాణానికి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మా హాజరు కానున్నారని ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉప సర్పంచ్ సంగమేశ్వర్, మాజీ సర్పంచులు సంగన్న, చంద్రన్న, గ్రామ శాఖ అధ్యక్షుడు ప్రభాకర్, గ్రామ పెద్దలు మలన్న, విజయ్, నాగభూషణం, గురు వీరు పంతులు, గ్రామ పెద్దలు కురుమ సంఘం అధ్యక్షుడు అంజన్న, శ్రీనివాస్ మాణిక్యం, జి శేఖర్?, దత్తు, మాణిక్యం, రఫీ, శివానంద్? లు తెలిపారు. భక్తులు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.



# చెట్టుకు ఊరేసుకొని వ్యక్తి మృతి


## బార్వాద్ గ్రామం లో సంఘటన

**కోటపల్లి ఏప్రిల్ 28 ప్రజాదర్బార్ :**
అనుమానాస్పద స్థితిలో చెట్టుకు ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కోటపల్లి మండలంలోని బార్వాద్ గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బార్వాద్ గ్రామానికి చెందిన పెద్దోట్ల నరసింహులు (46) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగించేవాడని, ఈ క్రమం లో ఆదివారం ఉదయం పాఠశాల ఆవరణలో ఉన్న చెట్టుకు ఉరేసుకొని మృతి చెందిన విషయాన్ని గ్రామ పెద్దలకు,పోలీసులకు సమాచారం అందించారన్నారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు సంఘటన స్థలం వద్దకు చేరుకొని ,భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోవడం జరిగిందని స్థానిక ఎస్సై స్రవంతి తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది అని తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు కలరని , రెండు సంవత్సరాల నుండి భార్య అతనికి దూరంగా ఉంటుందని స్థానికులు తెలిపారు.



# కాంగ్రెస్ గెలుపు కోసం సైనికుల్లా పని చేస్తాం..

## కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దుర్గం చెరువు కృష్ణ




**మోమిన్ పేట ఏప్రిల్ 28 ప్రజా దర్బార్.**
చేవెళ్ల పార్లమెంటు ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలుపు కోసం సైనికుల పనిచేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు దుర్గం చెరువు కృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు ఆరు గ్యారెంటు పథకాలు అమలు చేస్తూ నిరుద్యోగ యువతకు ఉపాధి మార్గం చూపుతు అనేక సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకుంటున్నారు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రాజు చేతులమీదుగా మోమిన్ పేట మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడుగా దుర్గం చెరువు కృష్ణ, ఉపాధ్యక్షులుగా బందయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ గా జయచంద్ర, జాయింట్ సెక్రటరీగా సుఖేందర్ లను బాధ్యతలు స్వీకరించినట్లు ఆయన నియామక పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం సాయి శక్తుల కృషి చేస్తామని తెలిపారు.

# మల్లూర్ లో ఘనంగా కుస్తీ పోటీలు



**నిజాంసాగర్ (జుక్కల్)ఏప్రిల్ 28,ప్రజాదర్బార్:**
నిజాంసాగర్ మండలంలోని మల్లూర్ గ్రామంలో ఆదివారం బారెడు పోచమ్మ జాతర ఉత్సవాలను పురస్కరించుకుని కుస్తీ పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం కొబ్బరికాయ కుస్తీ నుండి ప్రారంభమై సాయంత్రం వరకు కుస్తీ పోటీలు ప్రశాంతంగా జరిగాయి. తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాలలోని మల్లయోధులు హాజరై కుస్తీ పట్టారు. కుస్తీ పోటీలలో గెలుపొందిన మల్లయోధులకు గ్రామ నాయకులు బుడిమి శ్రీనివాస్, శేఖర్,ఒంటరి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా నగదునుఅందజేశారు. ఈకార్యక్రమంలో హన్మండ్లు,మైసయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దేశాభివృద్ధికి, రాష్ట్ర అభివృద్ధికి అన్ని విధాలుగా సహకార అందిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి మనస్పూర్తిగా మద్దతు ఇవ్వాలి

## పార్లమెంట్ ఇన్చార్జి, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఇచ్చోడ, ప్రజా దర్బార్ , ఏప్రిల్ 27,2024:**
పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏ గ్రామానికి వెళ్లిన భారతీయ జనతా పార్టీకి విశేష స్పందన లభిస్తుందని ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి, ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు. శనివారం ఇచ్చోడ మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన.. సమావేశంలో ఆయన మాట్లాడారు. మూడోసారి దేశ ప్రధానిగా నరేంద్ర మోడీని చేయాలని కోరుతున్నప్పుడు ఓటర్లు తమ చిరునవ్వుతో భారతీయ జనతా పార్టీకి ఓటేస్తామని చెబుతున్నారని అన్నారు. దేశ అభివృద్ధి, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి అన్ని విధాలుగా సహకారం అందిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి మనస్ఫూర్తిగా మద్దతు ఇవ్వాలని కోరారు. ప్రజాస్వామ్యబద్ధంగా, విలువలతో కూడిన రాజకీయాలు ఈ దేశంలో నడవాలంటే బిజెపితో సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బ్రహ్మానంద్. ముస్తాపూర్ అశోక్ నారాయణ. బాబా రావ్ పటేల్ . శేఖర్. రమేష్. దయాకర్ రెడ్డి మహేందర్. రాము. పోశెట్టి తదితరులు ఉన్నారు.



ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక
MONDAY, 29 APRIL 2024

## వైద్య ఖర్చులకోసం ఆర్థిక సాయం అందజేత



**యాదాద్రి(తుర్కపల్లి) ఏప్రిల్ 28(ప్రజాదర్బార్)**

తుర్కపల్లి మండలం ముల్కలపల్లి గ్రామానికి చెందిన కోట నరసింహ అనారోగ్యానికి గురై బీబీనగర్ ఏయిమ్స్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బాలు యాదవ్ ఆదివారం హాస్పిటల్‌కి వెళ్లి కోట నరసింహ ను పరామర్శించారు. కోట నరసింహ కు వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 5000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ములకలపల్లి మాజీ సర్పంచ్ గుండెబోయిన కృష్ణమూర్తి యాదవ్, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినికి ఆర్థిక సహాయం అందజేసిన పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి



**యాదాద్రి(బీబీనగర్)ఏప్రిల్ 28(ప్రజాదర్బార్)**

బీబీనగర్ మండలం రాయరావుపేట గ్రామానికి చెందిన విద్యార్థిని రాష్ట్రస్థాయిలో ఇంటర్మీడియట్లో రెండవ ర్యాంకు సాధించిన సందర్భంగా వారి కుటుంబంలో ముగ్గురు ఆడపిల్లలు ఉండడంతో వారి తల్లిదండ్రులు ఉన్నత చదువులు చదివించడానికి ఇబ్బంది పడుతున్నారని తెలిసి బీబీనగర్ పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాసరెడ్డి ఇరవై వేల రూపాయల ఆర్థిక సాయాన్ని ఆదివారం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా భవిష్యత్తులో వారికి ఉన్నత చదువుల కోసం తన వంతు సహాయం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గడ్డం బాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు పాలకూర జంగయ్య, నాయకులు కృష్ణారెడ్డి, రంగోల సత్యనారాయణ, వంశీ, నవీన్ సతీష్, జయప్రకాష్ మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోరిక బలరాం నాయక్ విజయం కోసం కాంగ్రెస్ శ్రేణులు సైనికులగా పనిచేయాలి..

**అది గ్రంధాలయ చైర్మన్ భోగాల శ్రీనివాస్ రెడ్డి..**

**దేశంలో మార్పు రావాలి అంటే అది కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం**

**బలరాం నాయక్ ని గెలిపించి, రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అభ్యర్థిత్వాన్ని బలపరుద్దాం..**

**భద్రాద్రి కొత్తగూడెం ఏప్రిల్ 28 ప్రజాదర్బార్**

రానున్న పార్లమెంట్ ఎన్నికలలో మహబూ బాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ విజయం ఆకాంక్షిస్తూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు శ్రేణులు సైనికుల్లా పనిచేయాలని మాజీ గ్రంథాలయ చైర్మన్ బోగల శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచార వాహనాలను భద్రాచలం నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, మాజీ గ్రంథాల చైర్మన్ బోగాల శ్రీనివాస రెడ్డి లు కాంగ్రెస్ జెండా ఊపి ప్రచార వాహనాలను ఆదివారం ప్రారంభించారు. అనంతరం మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ విజయాన్ని కోరుకుంటూ కొత్త మార్కెట్ లోని ప్రతి వ్యాపార స్తునితో మమేకమవుతూ భద్రాచలం అభివృ ద్ధిని కోరుకునే ప్రతి ఒక్కరు కూడా కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ఎన్నికల గుర్తు హస్తం గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి పంపించాలని ఆయన ప్రజలను కోరారు. బిజెపి పాలల్లో అస్తవ్యస్తమైన ప్రజా పాలనను గాడిలో పెట్టి,దేశాన్ని అభివృద్ధి బాటలో నడిపించాలంటే అది ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని, బలరాం నాయక్ ని గెలిపించడం ద్వారా, రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అభ్యర్థిత్వాన్ని బలపరచి బిజెపి పాలను అంతమొన్నించాలని ప్రజలను ఆయన కోరారు. ఈ ఎన్నికల ప్రచారంలో ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు రాస మల్ల రాము, అన్నెం రామిరెడ్డి, ఎండి నవాబ్, మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు వసంతాల రాజేశ్వరి, తుమ్మల రాణి, పట్టా కళ్యాణి ,పద్మప్రియ, ఓంపోలు దేవకి,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడే సీపీఎం అభ్యర్థి ఎండి జహంగీర్‌ని గెలిపించండి : గాడి శ్రీనివాస్

**యాదాద్రి (బీబీనగర్) ఏప్రిల్ 28 (ప్రజాదర్బార్)**


భువనగిరి పార్లమెంటు సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్ ను గెలిపించాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆద్వర్యంలో ఆదివారం బీబీనగర్ పట్టణ కేంద్రంలో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ పాల్గొని మాట్లాడుతూ దేశంలో మతాన్ని అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేస్తూ ప్రజల్ని మోసం చేస్తూ, కులాలు మతాల మధ్య అల్లర్లు సృష్టిస్తూ రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ, ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేట్ పరం చేస్తూ పెట్టుబడిదారీ వ్యవస్థ కొమ్ము కాస్తున్న పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. భువనగిరి పార్లమెంట్ పరిధిలోని విద్య, వైద్యం, సాగు, త్రాగు, కార్మిక మరియు నిరుద్యోగ తదితర సమస్యలపై అనేక పోరాటాలు చేసి, పోరాటాలే ఊపిరిగా విద్యార్థి ఉద్యమం నుండి యువజన, ప్రజా సమస్యలపై యాదాద్రి జిల్లా వ్యాప్తంగా పాదయాత్ర నిర్వహించి ఇండ్లు ఇండ్ల స్థలాల పోరాటాలను నిర్మించి విజయాలను సాధించిన భువనగిరి పార్లమెంట్ సీపీఎం అభ్యర్థి ఎండి జహంగీర్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించా లని కోరారు. పార్లమెంట్ లో వివిధ రాజకీయ పార్టీల నుండి పోటీ చేస్తున్న నాయకులందరూ ప్రజా సమస్యల పట్ల ఎటువంటి అవగాహన లేకున్న మద్యం, డబ్బు బలంతో ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారని, భువనగిరి పార్లమెంటు పరిధిలో తెలంగాణ సాయుధ



పోరాట విజయాలను స్మరిస్తూ మతతత్వ మరియు పెట్టుబడిదారీ వ్యవస్థల అభివృద్ధి కోసం పనిచేస్తున్న పార్టీలను ఓడించాలని రాజ్యాంగ పరిరక్షణ కోసం సీపీఎం అభ్యర్థి ఎండి జహంగీర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, పార్టీ మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, మాజీ మండల కార్యదర్శి బండారు శ్రీరాములు, మండల కార్యదర్శి వర్గ సభ్యులు టంటం వెంకటేష్, నాయకులు మంద కిరణ్ మాదారం శివ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత డయాబెటిక్ స్క్రీనింగ్ కేంద్రం

**సంరక్ష హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత రక్త పరీక్షలు**




**వరంగల్ ప్రజాధర్బార్ ఏప్రిల్ 28:**

షుగరు వ్యాధి శరీరంలో అవయవాలను మెల్లమెల్లగా దెబ్బతీస్తుందని షుగర్ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక కార్పొరేటర్ మారుపల్ల రవి ప్రజలకు సూచించారు. సంరక్ష హాస్పిటల్ ఆధ్వర్యంలో వరంగల్ నగరంలో 23 చోట్ల వేరువేరు తేదీలలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరం లో భాగంగా ఆదివారం ఉర్సు సి ర్ సి సెంటర్ వద్ద ఉచిత డయాబెటిస్ స్క్రీనింగ్ కేంద్రాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 89 మంది స్త్రీ పురుషులకు రక్త పరీక్షలు ఉచితంగా చేసి 25 మంది రక్తపోటు మధుమోహం కలిగి ఉన్న రోగులను గుర్తించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ చక్కెర వ్యాధి ని అశ్రద్ధ చేయకూడదని సంరక్ష హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత డయాబెటిస్ స్క్రీనింగ్ కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని చక్కెర వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. షుగర్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని మారుతున్న అలవాట్ల వల్ల చక్కెర వ్యాధి బారిన ప్రజలు ఎక్కువ సంఖ్యలో పడుతున్నారని ఆహారపు అలవాట్లు జంక్ ఫుడ్ వ్యాయామం లేకపోవడం ఈ వ్యాధి రావడానికి ముఖ్య కారణాలుగా ఉన్నాయని తెలిపారు. అందుకే ప్రతి ఒక్కరు మంచి ఆహారపు అలవాట్లతో పాటు శారీరక శ్రమ చేయాలని అలాగే షుగర్ టెస్టులు రెగ్యులర్ గా చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంరక్ష హాస్పిటల్ సిబ్బంది రవికిరణ్, సురేష్, సృజన్, సారిక, రమాదేవి, సుమలత, రజిత, రమేష్, తదితరులు పాల్గొన్నారు.




## బొడశట్‌పల్లిలో బీఆర్ఎస్ నాయకుల ఎన్నికల ప్రచారం



**మునిపల్లి, ప్రజాదర్బార్ :-**

పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి ఉద్యమ కారుడు గాలి అని కుమార్‌కు మద్దుగా అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ ఆదేశాల మేరకు మండలంలోని బొడశట్‌పల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటిప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పైతర సాయికుమార్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మంతూరి శశికుమార్, సీనియర్ నాయకుడు శివశంకర్‌లు మాట్లాడుతూ గత కేసీఆర్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలతో ప్రజల అభిమానం పొందిందని, అందుకు నేడు గ్రామాలకు ప్రచారం నిర్వహిస్తున్న సమయంలో గత ప్రభుత్వమే బాగుండేదని ప్రజలు గుర్తు చేస్తున్నారని వారన్నారు. అమలు కానీ హామీలతో ప్రజలను వంచించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకీ ఎంపీ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని ఓటర్లను కోరారు. అలాగే బిజెపి పార్టీ తెలంగాణకు చేసింది ఏమీ లేదని , తెలంగాణ ప్రజల గలం బలం బిఆర్ఎస్ పార్టేనని తెలంగాణ ప్రజల గుండెచప్పుడు పార్లమెంట్‌లో వినపడాలంటే కెసిఆర్ నాయకత్వంలో జహీరాబాద్ బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి ఉద్యమకారుడు, బీసీ నేత గాలి అనిల్ కుమార్‌ను ఎంపీగా గెలిపించాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు గడ్డం భాస్కర్, యువత అధ్యక్షుడు ఆనంద్, మైనార్టీ అధ్యక్షుడు మౌలానా , నాయకులు నాగేష్, కుమ్మరి పాండు , బొడిశట్‌పల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు దత్తు, నాయకులు తాటిపల్లి అంజన్న, బుర్ర సురేష్ , గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ విజయమే లక్ష్యంగా ఎన్నికల ప్రచారం ముమ్మరం చేయాలి : ప్రేమ కుమారి, బీజేపీ తమిళనాడు రాష్ట్ర సెక్రటరీ



**మల్కాజిగిరి, ఏప్రిల్ 28, (ప్రజాదర్బార్):**

బీజేపీ విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు ఎన్నికల ప్రచారం ముమ్మరం చేయాలని బీజేపీ తమిళనాడు రాష్ట్ర సెక్రటరీ ప్రేమ కుమారి సూచించారు. శనివారం రాత్రి వినాయక్ నగర్ డివి జన్ చంద్రగిరి కాలనీ కమ్యూనిటీ హాల్ లో డివిజన్ బూత్ కమిటీ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ..మల్కాజిగిరి లో బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ గెలుపు లక్ష్యంగా ప్రచారంలో ముందుకు వెళ్ళా లన్నారు. భారతీయ జనతా పార్టీ మత తత్వ పార్టీ కాదని,బీజేపీ సిద్ధాంతం జాతీయ సిద్ధాంతమని తెలిపారు. ప్రపంచంలోని అన్ని దేశాలు ఈరోజు భారతదేశ దేశంతో సత్సంబంధాలను కొనసాగిస్తున్నాయంటే అది ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వ పటి మ అన్నారు. అందరితో, అందరిలో ఉండే సిద్ధాంతమే భారతీయ జనతా పార్టీ సిద్ధాంతమన్నారు. కులాలకు మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రేమను చురుగొన్న పార్టీ బీజేపీ అని తెలిపారు. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం సమగ్రాభివృద్ధి చెందా లంటే భారతీయ జనతా పార్టీ ఎంపీ అభ్యర్థి గెలుపొందితేనే అది సాధ్యమ న్నారు. ప్రధాని సహాయంతో నిధులు తెచ్చుకొని మరింత వేగంగా అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉంటుందన్నా రు. గడప గడపకు వెళ్లి ఇదే విషయా న్ని ప్రజలకు వివరించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మితో పాటుగా బూత్ ప్రెసిడెంట్లు, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈనెల 30న కొత్తగూడెంలో కేసీఆర్ రోడ్ షో ను విజయవంతం చేయాలి

**బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు**

**- ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ**



**టేకులపల్లి, ఏప్రిల్28, ప్రజాదర్బార్:**

పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఈ నెల 30న కొత్తగూడెం పట్టణంలో జరిగే కేసిఆర్ రోడ్డు షో ను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగ కాంతారావు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ కోరారు. ఆదివారం టేకులపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 30న కొత్తగూడెం పట్టణంలో జరిగే రోడ్ షో కు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు, ప్రజలు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దిండిగల రాజేందర్, లక్కినేని సురేందర్ రావు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బొమ్మెర్ల వర ప్రసాద్ గౌడ్, బోడ బాలు నాయక్, నాయకులు బానోత్ రామ నాయక్, కిషన్ నాయక్, లక్కినేని శ్యామ్ బాబు, బర్మవత్ శివ, లాలు నాయక్, ఉపేంద్రబాబు, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

Publisher, Printer, Owned by Gonguluri Venu Gopal Sharma, Printed at Prajadarbar Printer, H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderbad-39, Published From H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderabad-39 Medchal Malkajgiri District, Telangana State., RNI No. 52925/94, EDITOR : GONGULURI VENU GOPAL SHARMA, Ph & Fax : 040-27201814, Cell: 9440391525, E-mail : prajadarbar94@gmail.com